
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండలం రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి సోమవారం 24 ఆగస్టు 2026 సంపుటి : 17 సంచిక :34 పేజీలు : 8 వెల : 1/- RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## ఖాళీ చేయించి.. భవనాన్ని కూల్చి

గచ్చిబౌలి అంజయ్యనగర్‌లో కుప్పకూలిన ఏడంతస్తుల భవనం కారణంగా దెబ్బతిన్న పక్క భవనం కూల్చివేతలను ఆదివారం హైడ్రా అధికారులు ప్రారంభించారు. అంతకుముందు కూలిన భవన శిథిలాలను అగ్నిమాపకశాఖ, హైడ్రా అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. శిథిలాల కింద ఎవరూ లేరని తేలడంతో ఊపిరి పీల్చుకున్నారు. భారీ కాంక్రీట్ శకలాలు ఉండడంతో ఒక్కసారిగా తరలించే అవకాశం లేకపోవడంతో వాటిని ముక్కలు చేస్తున్నారు. శనివారం రాత్రి వర్షంతో ఈ పనులకు కొంత అంతరాయం కలిగింది. ఆదివారం ఉదయం తిరిగి పనులు ప్రారంభించారు. ఆదివారం సాయంత్రం జయదర్శిని రెసిడెన్సీ ఆర్చీలు తొలగించి బాహుబలి పొక్లెయిన్‌ను కూలిన భవనం శకలాల వద్దకు తీసుకొచ్చారు.సాయంత్రం ఆరు గంటల సమయంలో పక్క భవనం కూల్చివేత మొదలైంది. శకలాలను పగులగొట్టి ర్యాంపులా ఏర్పాటు చేసి, కూల్చివేత ప్రారంభించారు. కూల్చివేత పూర్తయ్యాక మరో మూడు భవనాలను నేలమట్టం చేయాలని హైడ్రా అధికారులు నిర్ణయించారు.ఈ క్రమంలోనే నివాసితులను ఖాళీ చేయించారు.

భవనం యజమాని సాజిద్‌ను రాయదుర్గం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అంజయ్యనగర్‌కు చెందిన ఇతడు కొన్నేళ్లుగా ఈ దందా కొనసాగిస్తున్నట్లు విచారణలో తేలింది.

**మధ్యప్రదేశ్‌కు మృతదేహాలు**

ప్రమాదంలో మృతి చెందిన ఉమేశ్ కారె, మోపత్‌ల మృతదేహాలకు ఉస్మానియాలో పోస్టుమార్టం పూర్తయింది. పేద కుటుంబాలు కావడంతో భౌతిక కాయాలను స్వస్థలాలకు తరలించేందుకు పోలీసులు సాయం అందించారు. మృతులు మూడేళ్ల క్రితం కుటుంబాలతో కలిసి నగరానికి వచ్చి కొండాపూర్‌లో నివసిస్తున్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారం కొరకే బస్తి పర్యటన



ప్రజల సమస్యల పరిష్కారం కొరకే బస్తి పర్యటన చేపట్టామని శంషాబాద్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ ప్రదీప్ రెడ్డి పేర్కొన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని శంషాబాద్ 118 వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోలన్ ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని సాతంరాయ్ లో బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి శంషాబాద్ 118 వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోలన్ ప్రదీప్ రెడ్డి పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని ప్రజలకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా బస్తీ వాసులు గత ఎన్నో నెలలుగా సాతంరాయ్ లో ఇక్కడ పడితే అక్కడ చెత్త వచ్చేవారం నిండిపోయి రోడ్లపైనే డ్రైనేజీ పొంగిపొర్లుతున్న అనేకమార్లు జిహెచ్ఎంసి అధికారులు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని బిఆర్ఎస్ నాయకులకు స్థానికులు తెలిపారు దీనిపై వెంటనే సమస్య పరిష్కరించే దిశగా తమరు చర్యలు తీసుకోవాలని బస్తివాసులు బిఆర్ఎస్ పార్టీ నాయకులను కోరారు.

## బాహుబలి బిల్డింగ్‌ను టచ్ చేస్తే బలవంతులు ఎవరు లేరా?




అంత ఎత్తుకు అక్రమ నిర్మాణం.. అడ్డుకునే అధికారి ఎవరు?

బాహుబలి బిల్డింగ్‌కు బలమిచ్చే చేతులు ఎవరివి?

నిబంధనలకు బాహుబలి బిల్డింగ్ సవాల్.. అధికారులు మౌనం ఎందుకు?

చట్టం ముందు అందరూ సమానమే.. మరి ఈ నిర్మాణానికి మినహాయింపు ఎందుకు?

బాహుబలి బిల్డింగ్ వెనుక బడాబాబుల హస్తం ఉందా?

అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట ఎక్కడ.. బాహుబలి బిల్డింగ్‌పై చర్యలు ఎప్పుడు?

## 80 ఏళ్ల స్వాతంత్ర్య ఫలాలు ఎవరు అనుభవిస్తున్నారు?



# ప్రజల సమస్యల పరిష్కారం కొరకే బస్తి పర్యటన

**శంషాబాద్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ ప్రదీప్ రెడ్డి**

**సాతంరాయ్ లో కొలన్ ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు ప్రజల సమస్యల కొరకు బస్తీ పర్యటన**



రాజేంద్రనగర్, ఆగష్టు 23 (ప్రజా జ్యోతి) ప్రజల సమస్యల పరిష్కారం కొరకే బస్తి పర్యటన చేపట్టామని శంషాబాద్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ ప్రదీప్ రెడ్డి పేర్కొన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని శంషాబాద్ 118 వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోలన్ ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని సాతంరాయ్ లో బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి శంషాబాద్ 118 వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోలన్ ప్రదీప్ రెడ్డి పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని ప్రజలకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా బస్తీ వాసులు గత ఎన్నో నెలలుగా సాతంరాయ్ లో ఇక్కడ పడితే అక్కడ చెత్త వచ్చేవారం నిండిపోయి రోడ్లపైనే డ్రైనేజీ పొంగిపొర్లుతున్న అనేకమార్లు జిహెచ్ఎంసి అధికారులు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని బిఆర్ఎస్ నాయకులకు స్థానికులు తెలిపారు దీనిపై వెంటనే సమస్య పరిష్కరించే దిశగా తమరు చర్యలు తీసుకోవాలని బస్తివాసులు బిఆర్ఎస్ పార్టీ నాయకులను కోరారు.

ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ శంషాబాద్ డివిజన్ అధ్యక్షుడు కొలన్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కేవలం మాటలకే పరిమితమై పాలన కొనసాగిస్తుందని శంషాబాద్ డివిజన్ లో ఎక్కడ చూసినా చెత్తాచెదారం రోడ్లపైందన్నారు. జిహెచ్ఎంసి అధికారులు ఇంటి పన్ను వసూలు చేయడంలో ఉన్న శ్రద్ధ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం లేదన్నారు ఈ వర్షాకాలంలో పారిశుధ్యంలో నిర్లక్ష్యం చేయడం వల్ల బస్తీ వాసులకు అనేక రకమైన అంటూ వ్యాధులు సోకే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికైనా పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించి కాలనీలో ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించి, అండర్ డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని కోరారు. లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల సమస్యల పరిష్కారానికి జిహెచ్ఎంసి కార్యాలయాన్ని ముట్టడించి ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ జనార్ధన్ యాదవ్,రాహుల్, లీగల్ సెల్ అధ్యక్షుడు జయ కృష్ణ గౌడ్,రాష్ట్ర నాయకులు మంచాల శ్రీనివాస్, నాయకులు వెంకటరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు యాదగిరి, యూత్ అధ్యక్షులు శ్రీకాంత్, ఉపాధ్యక్షులు వెంకటేశ్ ముదిరాజ్, సెక్రటరీ పరమేష్ యాదవ్, యూత్ వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ యాదవ్, కపిల్ యాదవ్, సాతంరాయి సీనియర్ నాయకులు ప్రభాకర్, రాజు, వాజిద్,రవి, జగదీష్ గౌడ్,భిక్షపతి యాదవ్, శ్రీనివాస్,ప్రశాంత్,కిట్టు, తదితరులు పాల్గొన్నారు.

# గురు పురస్కార్‌తో నల్లా బాల్ రెడ్డి గురుస్వామి కీసర శ్రీ వరాల అయ్యప్ప స్వామి దేవాలయం సత్కారం

**కేరళ పందలం రాజవంశీకుల చేతుల మీదుగా అవార్డు స్వీకరణ**



**కీసర/ఆగస్ట్/23(ప్రజా జ్యోతి)** అయ్యప్ప స్వామి సేవా కార్యక్రమాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న కీసరకు చెందిన గురుస్వామి నల్లా బాల్ రెడ్డి గురుస్వామి ప్రతిష్ఠాత్మక 'గురు పురస్కార్--2026' అవార్డు ప్రదానం చేశారు. చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభలో మహాసేస్త సేవా సంఘం రాజు గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన గురు పురస్కార్ ప్రధానోత్సవంలో ఈ అవార్డును కేరళ పందలం రాజవంశీకులు రాజా తిరునల్ సురేష్ వర్మ అందజేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కేరళ, కర్ణాటక రాష్ట్రాల నుంచి ఎంపిక చేసిన 108 మంది గురుస్వాములను ఈ సందర్భంగా సత్కరించి సేవా పురస్కారాలను ప్రదానం చేశారు. అవార్డు అందుకున్న అనంతరం నల్లా బాల్ రెడ్డి గురుస్వామి మాట్లాడుతూ.. పందలం రాజవంశీకుల చేతుల మీదుగా ఈ గౌరవాన్ని స్వీకరించడం తనకు ఎంతో ఆనందంగా, గర్వకారణంగా ఉందన్నారు. ఈ గుర్తింపు అయ్యప్ప స్వామి సేవా కార్యక్రమాల్లో మరింత ఉత్సాహంతో ముందుకు సాగేందుకు ప్రేరణనిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్తులు, గురుస్వాములు, బ్రహ్మ శ్రీ ఖ.నా.వీ ప్రదీప్ తంత్రి గురుస్వామి గారు తదితరులు పాల్గొన్నారు.

# కోనగట్టులో భక్తులకు వసతి

**రెండు గదుల నిర్మాణానికి భూమిపూజ చేసిన మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్**



**చేవెళ్ల, ఆగస్టు 23 (ప్రజా జ్యోతి):** భక్తుల సౌకర్యమే లక్ష్యంగా చేవెళ్లలోని ప్రసిద్ధ కోనగట్టు శివాలయంలో వసతుల కల్పనకు శ్రీకారం చుట్టారు. ఆలయానికి వచ్చే భక్తులు బస చేసేందుకు, వివాహాలు, ఇతర శుభకార్యాలు నిర్వహించుకునేందుకు వీలుగా రెండు గదుల నిర్మాణానికి ఆదివారం భూమిపూజ నిర్వహించారు. చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్, మున్సిపల్ కౌన్సిలర్ బండారు శైలజా ఆగిరెడ్డి చేతుల మీదుగా పూజా కార్యక్రమం జరిగింది. పండిత్ నీలేష్ పాండే వేదమంత్రాల నడుమ భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కోనగట్టు శివాలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో వస్తుంటారని, వారికి అవసరమైన వసతులు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. రెండు గదుల నిర్మాణం పూర్తయితే మొక్కుబడులు చెల్లించుకునే భక్తులు బస చేసేందుకు, వివాహాది శుభకార్యాలు నిర్వహించుకునేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. గదుల నిర్మాణానికి తమవంతు పూర్తి సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. ఆలయ అభివృద్ధికి సహకారం కోనగట్టు శివాలయాన్ని మరింత అభివృద్ధి చేసి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన సహకారం అందిస్తామని వారు తెలిపారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతులు కల్పించడమే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ, సీనియర్ నాయకుడు గుండాల రాములు, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్‌యాదవ్, సీనియర్ నాయకులు అత్తెల్లి రవీందర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ సున్నపు వసంతం, ధర్మకర్త సున్నపు మాణిక్య ప్రభు, ఆలయ కమిటీ సభ్యులు ముష్టి వెంకటయ్య, పీసరి సంజీవరెడ్డి, పొట్ట ప్రశాంత్, శ్రీనివాస్‌చారి, యాదయ్య, దేవేందర్, పైండ్ల జితేందర్‌రెడ్డి, పర్మయ్య, కడమంచి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ లో అంగరంగ వైభవంగా పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

**దేవాలయాలు ఐక్యతకు,ప్రశాంతతకు నిలయాలు**

**ఖానాపూర్ లో ఆంజనేయస్వామి,గణపతి దేవాలయాలకు సహకారం అందిస్తా**

**గ్రామంలో పోచమ్మ తల్లి దివ్యమైన ఆలయాన్ని నిర్మించడం ఎంతో అభినందనీయం**

**కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.**





**తలకొండపల్లి,ఆగస్టు 23 (ప్రజాజ్యోతి)** దేవాలయాలు ఐక్యతతో కూడిన ప్రశాంతతకు నిలయాలని ఖానాపూర్ గ్రామంలో పోచమ్మ తల్లి దేవాలయ పున ప్రతిష్ట చేయడం పూర్వజన్మ సుకృతమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.గ్రామాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రజల్లో ఐక్యత,భక్తిభావం మరింత పెంపొందుతాయని పేర్కొన్నారు.ఖానాపూర్ గ్రామంలో కీర్తి.శే గోగికర్ సర్వాయి బాయి జంగోజి దంపతుల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు గోగికర్ లక్ష్మీ రమేష్ దంపతులు పోచమ్మ తల్లి దేవాలయాన్ని రూ.12 లక్షల వ్యయంతో నిర్మించారు.దేవాలయ శిఖర ప్రతిష్ట, హవిగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ఆదివారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,తెలంగాణ టాస్క్ సీఈవో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి,రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు బాలాజీ సింగ్,జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచార్యులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఖానాపూర్ గ్రామానికి చెందిన దాత గోగికర్ లక్ష్మిరమేష్ దంపతులు గ్రామంపై ఉన్న ప్రేమ,మమకారంతో లక్షల రూపాయలు వెచ్చించి పోచమ్మ తల్లి దేవాలయాన్ని సర్వాంగ సుందరంగా నిర్మించారు.స్థానిక సర్పంచ్ అనితా శ్రీనివాస్,మాజీ సర్పంచ్ వెంకటరామిరెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిష్ట మహోత్సవం భారీ జనసందోహం మధ్య అంగరంగ వైభవంగా ఒక పండగ వాతావరణం లాగా జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ...తన గ్రామంలో ఇంత ఘనంగా దేవాలయ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.దేవాలయ నిర్మాణానికి ఉదారంగా సహకరించిన గోగికర్ లక్ష్మి రమేష్ దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు.రమేష్ స్ఫూర్తితో మరింత మంది దాతలు ముందుకొచ్చి గ్రామ అభివృద్ధితో పాటు ఆలయాల నిర్మాణానికి సహకరించాలని పిలుపునిచ్చారు.స్థానిక పూజారులు,గ్రామ నాయకుల విజ్ఞప్తి మేరకు ఖానాపూర్ లో ఆంజనేయస్వామి దేవాలయంతో పాటు గణపతి దేవాలయ నిర్మాణానికి కూడా సహకరిస్తానని ఎమ్మెల్యే సభాముఖంగా హామీ ఇచ్చారు.గ్రామంలో భక్తి,ఆధ్యాత్మికతతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగేందుకు తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు.వేద పండితులు శ్యాంసుందర్ శర్మ,వెంకటేశ్వర శర్మ,సిద్ధార్థ శర్మ,గణపతి శర్మ,గౌతమ్ శర్మ,ఆశుతోష్ శర్మల ఆధ్వర్యంలో హోమాలు,యంత్ర పూజలు,విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలను వేద మంత్రోచ్చారణల మధ్య భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.భాజా భజంత్రీలతో ఆలయ ప్రాంగణం మార్మోగగా,పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ రెడ్డి,ఏఎంసీ చైర్మన్ యాట గీతా నరసింహా,మాజీ అధ్యక్షులు డోకురు ప్రభాకర్ రెడ్డి,మాజీ జెడ్పీటీసీ పద్మ నరసింహా,మాజీ ఎంపీటీసీ గణేష్ గుప్తా,పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ పేరుమల్ల జంగయ్య,సర్పంచులు చంద్రశేఖర్,కళ్యాణ్, కడారి రామకృష్ణ యాదవ్,రమేష్,శంకర్ నాయక్, కరుణాకర్ రెడ్డి,ఆయా గ్రామాల ముఖ్య నాయకులు భగవాన్ రెడ్డి, పయ్యావుల రమేష్ యాదవ్,నరసింహారెడ్డి,ఏమిరెడ్డి రంగారెడ్డి,యాదయ్య గౌడ్,రాజేంద్ర నాయక్,నరసింహా,అయోధ్య,దామోదర్ రెడ్డి,యుగంధర్ రెడ్డి భక్తులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# శ్రావణమాస బోనాల వేడుకల్లో పాల్గొన్న మిరియాల ప్రీతమ్



**శేరిలింగంపల్లి, ఆగస్టు 23 (ప్రజాజ్యోతి):** హుడాకేఫ్, మంజీరా రోడ్,గంగారం, మదీనగూడ డివిజన్ పరిధిలో శ్రీ శ్రీ పోచమ్మ తల్లి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రావణమాస బోనాల పండుగ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల ప్రీతమ్ ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు,భక్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాలు సమర్పించి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలిచారు.ఈ సందర్భంగా మిరియాల ప్రీతమ్ మాట్లాడుతూ... ప్రజలందరిపై శ్రీ శ్రీ పోచమ్మ తల్లి ఆశీస్సులు ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఇట్టి కార్యక్రమశీలో.. త్రినాధ్,పరదేశి నాయుడు,తదితులు పాల్గొన్నారు.

# లిగాజులరామారం డివిజన్‌లో రూ.99.50 లక్షలతో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ ఆగష్టు 23(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో గాజులరామారం డివిజన్ పరిధిలో ఆదివారం సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. బాలాజీ లేఔట్‌లో రూ.14 లక్షలు, వొక్షిత్ ఎంక్లేవ్‌లో రూ.40.50 లక్షలు, వీనస్ ఎంక్లేవ్‌లో రూ.45 లక్షల చొప్పున మొత్తం రూ.99.50 లక్షల నిధులతో మంజూరైన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. గాజులరామారం డివిజన్‌లో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులను చేపడుతున్నామని తెలిపారు. ముఖ్యంగా కాలనీల్లో రహదారుల సమస్యలను పరిష్కరించేందుకు సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంలో సహకరించిన లిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని తాను మంజూరు చేయించిన రోడ్ల పనులపై స్థానికంగా రాజకీయ ప్రచారం జరుగుతోందని లికూన శ్రీశైలం గౌడ్ విమర్శించారు. తాను మంజూరు చేయించిన రోడ్లను ప్రస్తుత ఎమ్మెల్యే మంజూరు చేసినట్లుగా రోడ్ల వెంట తిరుగుతూ శంకుస్థాపనలు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఒకవైపు కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి పనులకు నిధులు లేవంటూ విమర్శలు చేస్తూనే, మరోవైపు ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో చేపడుతున్న రోడ్ల నిర్మాణ పనులను పరిశీలించడం ప్రజలను అయోమయానికి గురిచేసే విధంగా ఉందని ఆయన వ్యాఖ్యానించారు. అభివృద్ధి పనుల విషయంలో రాజకీయాలకు అతీతంగా ప్రజల ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గాజులరామారం డివిజన్‌లో రహదారులు, డ్రైనేజీ తదితర మౌలిక వసతుల అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం అందుబాటులో ఉంటానని కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి డిసిసి ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ మరియు కాంగ్రెస్ నాయకులు బుచ్చిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు స్థానిక నాయకులు యాము సాగర్, లక్ష్మీ నారాయణరెడ్డి, కాలనీ సంక్షేమ సంఘాల అధ్యక్షులు ప్రతినిధులు, అంజన్న, గోపాల్ రెడ్డి, వల్లెపు వేణు కుమార్, సురపరాజు, వెంకట్రావు, వెంకట్ రెడ్డి, శివ, కిరణ్, సురేష్ కుమార్, జగదీష్, నాగరాజు, కిరణ్, ఋషి కుమార్, శ్రీకాకుళం రవి, వెంకటేశ్వరరావు, అమ్రేష్, శశిధర్, దీపక్, సత్యనారాయణ, రామనాథరెడ్డి, రాఘవేంద్ర, రంగారెడ్డి, గోపి, ప్రతాపరెడ్డి, వివేక్, ఆనందరావు, మహేందర్, శ్రీపాల్ రెడ్డి మరియు స్థానికులు తదితరులు పాల్గొని సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శుభాకాంక్షలు తెలిపారు



## కొంపల్లిలో ఘనంగా రక్తదాన, నేత్రదాన శిబిరాలు




**కొంపల్లి ఆగస్ట్ 23 ప్రజా జ్యోతి :-** కుత్బుల్లాపూర్ కొంపల్లి డివిజన్ పరిధిలో ఆదివారం రక్తదాన, నేత్రదాన శిబిరాలు నిర్వహించారు. జయభేరి పార్క్‌లో సురేఖ ఫోకస్ హాస్పిటల్ యాజమాన్యం ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ డ్రైవ్ నిర్వహించగా, కొంపల్లిలో సౌస్ ఐ కేర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో మెగా బ్లడ్ డొనేషన్, ఐ డొనేషన్ క్యాంప్ నిర్వహించారు. ఈ శిబిరాల్లో పలువురు దాతలు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాలచారి పాల్గొని రక్తదాతలను అభినందించారు. కొంపల్లి డివిజన్ అధ్యక్షులు,ప్రముఖులు, సురేఖ హాస్పిటల్ యాజమాన్యం, సౌస్ హాస్పిటల్ ట్రస్ట్ సభ్యులు, జయభేరి పార్క్ హౌస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, అన్నపూర్ణ రాజరాజేశ్వరస్వామి దేవాలయ ట్రస్ట్ సభ్యులు, సంజీవని హనుమాన్ దేవాలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## క్యామ మల్లేష్‌ను పరామర్శించిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 23(ప్రజాజ్యోతి)** ఇటీవల అనారోగ్యానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి క్యామ మల్లేష్‌ను బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఐపీఎస్ అధికారి డా. ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్ పరామర్శించారు. ఆదివారం మల్లేష్ నివాసానికి వెళ్లిన ఆయన ఆరోగ్య పరిస్థితిని, యోగక్షేమాలను ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు.మల్లేష్ త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని తిరిగి ప్రజాక్షేత్రంలో చురుగ్గా పాల్గొనాలని ప్రవీణ్‌కుమార్ ఆకాంక్షించారు. ఆరోగ్యంపై తగిన జాగ్రత్తలు తీసుకుంటూ వైద్యుల సూచనలు పాటించాలని సూచించారు.ఈ సందర్భంగా ఇరువురు కొద్దిసేపు వివిధ అంశాలపై ముచ్చటించారు.ఈ పరామర్శ కార్యక్రమంలో బీఆర్ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ బూడిద రాంరెడ్డి, బండరావిరాల గ్రామ పంచాయతీ సర్పంచ్ కందికంటి విజయ్‌కుమార్,ఎం.సి. కేశవరావు,ఆందోజు శంకరాచారి,కొమ్ము శ్రీనివాస్ యాదవ్, పూదరి అంజన్‌కుమార్, మహేష్‌చారి,ముదిగొండ వెంకట్, బండరావిరాల గ్రామ ఉపసర్పంచ్ దూస శంకర్ ముదిరాజ్, వార్డు సభ్యులు కన్నె భారత్ యాదవ్, ఎడవెల్లి సుష్మిత--రమేష్ గుప్తా, గుండ్ల భవానీ--శివ ముదిరాజ్, నాయకులు గుండ్ల సతీష్ యాదవ్, కందికంటి మధు, ఒంగూరి రమేశ్, ఏర్పుల నరేందర్, కందికంటి అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాచుపల్లిలో ఘనంగా బోనాల జాతర



**బాచుపల్లి ఆగస్ట్ 23 ప్రజా జ్యోతి:-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లిలో బోనాల జాతరను భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.బోనాల జాతర సందర్భంగా నిర్వహించిన పలారం బండి ఊరేగింపు భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. సంప్రదాయ వేషధారణలు, డప్పు చప్పుళ్లు, కళాకారుల ప్రదర్శనలతో బాచుపల్లి వీధులు పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాలు సమర్పించి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలిచారు.
ఈ కార్యక్రమంలో మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా సాంస్కృతిక సేన అధ్యక్షులు దొడ్డు రాహుల్, మేడ్చల్ జిల్లా కన్వీనర్ ఎం.జె.ఎఫ్. జోగు వెంకట్, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ఫిషర్మెన్ చైర్మన్ మన్నె రాజు, మాజీ కార్పొరేటర్ కె.ఎం. గౌరీష్, మాజీ సర్పంచ్ మైసగిరి శ్రీనివాస్, హేమంత్, సల్మాన్ రాజ్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



కుత్బుల్లాపూర్ ఆగష్టు 23(ప్రజా జ్యోతి ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ భౌరంపేట్ లోని పెద్ద చెరువు కట్ట మైసమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవ మరియు ఇందిరమ్మ కాలనీలోని నడిగడ్డ నాగులమ్మ ఎల్లమ్మ తల్లి బోనాల కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి అనుగ్రహం ప్రజలందరిపై సంపూర్ణంగా ఉండాలి : బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 23(ప్రజా జ్యోతి )** శ్రావణమాస బోనాలను పురస్కరించుకొని బాచుపల్లి, రాజీవ్ గాంధీ నగర్, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలలో నిర్వహించిన బోనాల వేడుకలకు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై నల్ల పోచమ్మ, రేణుక ఎల్లమ్మ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లేనని, నల్ల పోచమ్మ, రేణుక ఎల్లమ్మ తల్లుల దీవెనలు ప్రజలందరిపై సంపూర్ణంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కౌన్సిలర్ శంభీ పూర్ క్రిష్ణ, మాజీ కార్పొరేటర్లు కాసాని సుధాకర్, ఆగం రాజు, గాజుల సుజాత, మాజీ కో ఆప్షన్ సభ్యులు సలీం, చంద్రగిరి సతీష్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లతో పేదల బతుకుల్లో వెలుగులు

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సొంతింటి కల సాకారం

చేవెళ్ల ఇంచార్జ్ పామేన భీమ్ భరత్



**చేవెళ్ల, ఆగస్టు 23(ప్రజా జ్యోతి):** పేదల సొంతింటి కలను సాకారం చేయడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పామేన భీమ్‌భరత్ అన్నారు. చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండలం ఎల్కగూడలో ఇందిరమ్మ లబ్ధిదారులు దామరపల్లి రాజు, మాజిదా బేగంల నిర్మించిన నూతన గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన భీమ్ భరత్ గృహప్రవేశ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా భీమ్‌భరత్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాల సొంతింటి కల నెరవేరుతోందన్నారు. ఇళ్ల నిర్మాణం పూర్తిచేసుకుని లబ్ధిదారులు నూతన గృహప్రవేశం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి చేవెళ్ల నియోజకవర్గ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్, మొయినాబాద్ మండల మాజీ అధ్యక్షుడు మానయ్య, మండల పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ, బిక్షపతి, చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ లేబర్ సెల్ (ఐఎన్‌టీయూసీ) ప్రధాన కార్యదర్శి భానూరి శివశంకర్‌గౌడ్, మినాజుద్దీన్, అల్తాఫ్, కుద్బుద్దీన్‌గూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేరాజ్, విజయ్‌కుమార్, జి.ప్రభాకర్, కె.భిక్షపతి, తోలుకట్ట యాదయ్య, నిసార్ అలీ, షమీ, ఏ.యాదయ్యతో పాటు సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ వైఖరి తెలంగాణ అభివృద్ధికి అడ్డంకి

యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కాటిక నరేష్ ముదిరాజ్



**తలకొండపల్లి,ఆగస్టు 23 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోవడం తెలంగాణ రాష్ట్రం పట్ల కేంద్రానికి ఉన్న చిత్తశుద్ధిని ప్రశ్నించే విధంగా ఉందని యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కాటిక నరేష్ ముదిరాజ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.తెలంగాణలో విద్యారంగం,మౌలిక వసతులు,పెట్టుబడుల కోసం అనేక అంతర్జాతీయ కంపెనీలతో చర్చలు జరిపేందుకు సీఎం అమెరికా వెళ్తున్నారని తెలిపారు.దీనిని అడ్డుకోవడం అంటే నేరుగా తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడమేనీ ఆయన హితవు పలికారు.బీఆర్ఎస్ పార్టీ కేంద్రంతో కుమ్మక్కై ఈ పర్యటనను అడ్డుకునేలా చేస్తోందని ఆరఆరోపించారు.బీఆర్ఎస్ ఏది చెబితే కేంద్రం అదే చేస్తున్నట్టు కనిపిస్తోందని జోష్యం చెప్పారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.రాష్ట్రానికి ఎన్ని అడ్డంకులు వచ్చినా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో రేవంత్ రెడ్డి ముందుకు తీసుకెళ్తారని కొనియాడారు.యూత్ కాంగ్రెస్ తరపున మేము కేంద్రం తీరును తీవ్రంగా ఖండిస్తున్నాము అని నరేష్ ముదిరాజ్ తెలిపారు..

## దూలపల్లి--షాపూర్ రోడ్డుకు మోక్షమెప్పుడు?



**దూలపల్లి ఆగస్టు 23 ప్రజా జ్యోతి :-** కుత్బుల్లాపూర్ దూలపల్లి ఎన్టీఆర్ విగ్రహం నుంచి షాపూర్ రోడ్డు వరకు రహదారి అభివృద్ధి పనులకు నిధులు శాంక్షన్ అయినప్పటికీ, ఇప్పటివరకు పనులు ప్రారంభం కాకపోవడంపై స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిన్న కురిసిన వర్షానికి రహదారి మొత్తం గుంతలమయంగా మారడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షపు నీరు గుంతల్లో నిలిచిపోవడంతో గుంతలు కనిపించక వాహనాలు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, విద్యార్థులు, వృద్ధులు రాకపోకల్లో ఇబ్బందులు పడుతున్నారు. నిధులు మంజూరైన నేపథ్యంలో సంబంధిత అధికారులు వెంటనే పనులు ప్రారంభించి రహదారికి శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని అధికారులు స్పందించి పనులను వేగవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మహిళలు మరింత ఆర్థికంగా బలోపేతం కావాలి

సర్పంచ్ నీలం ఝాన్సీ రమేష్

స్వయం సహాయక సంఘాల మహిళలకు శిక్షణ



**యాచారం, ఆగస్టు 23 (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని తాడిపర్తిలో స్వయం సహాయక సంఘాల మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రధానంగా మహిళల జీవనోపాదులపై ఈ కార్యక్రమంలో శిక్షణ ఇచ్చారు. స్వయం సహాయక మహిళా సంఘాల మహిళలంతా రుణాలు పొంది తద్వారా ఆర్థికంగా బలోపేతం కావాలని సర్పంచ్ నీలం ఝాన్సీ రమేష్, ఐబీ పీఆర్పీలు రేవతి, మౌనిక తెలిపారు. స్వయం సహాయక సంఘాల బలోపేతానికి దోహదంగా ఉండేలా ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. క్రమం తప్పకుండా పొదుపులు కట్టుకోవాలని పొందిన రుణాలు క్రమం తప్పకుండా సకాలంలో చెల్లించాలని చెప్పారు. పొందిన రుణాలను వినియోగించుకొని మహిళలంతా ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని సూచించారు. క్రమం తప్పకుండా పొదుపు కట్టుకోవడంతోపాటు బ్యాంకు రుణాలను సక్రమంగా చెల్లిస్తామని మహిళలంతా పేర్కొన్నారు. సీసీ సునీత తదితరులతో పాటు మహిళలు శిక్షణలో పాల్గొన్న వారిలో ఉన్నారు.

## వార్డులో సొంత ఖర్చులతో వీధిలైట్ల ఏర్పాటు

వార్డు సభ్యురాలు కొండాపురం సుష్మ శ్రీశైలం



**యాచారం, ఆగస్టు 23 (ప్రజాజ్యోతి):** వీధిలైట్లు వేయాలని పలుమార్లు సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోకపోవడం వల్లే వీధిలైట్లు ఏర్పాటు చేయించామని నందివనపర్తి 8 వ వార్డు సభ్యురాలు కొండాపురం సుష్మ శ్రీశైలం చెప్పారు. 8వ వార్డు సభ్యురాలు తన సొంత ఖర్చులతో 8వ వార్డులో అంబేద్కర్ విగ్రహం వద్ద వార్డు ప్రజల సౌకర్యార్థం వీధిలైట్లు వేయించారు. వీధిలైట్లు వేయాలని చీకట్లో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సర్పంచ్ దృష్టికి ఎన్నోసార్లు తీసుకెళ్లామని అయినా పట్టి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు. వీధిలైట్లు వేయించడంతో పలువురు స్థానికులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## బోనాల పండుగ సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 23(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగ సందర్భంగా నియోజకవర్గంలోని బాచుపల్లి డబుల్ బెడ్ రూమ్ పరిధిలో మరియు రాజీవ్ గాంధీ నగర్ ప్రాంతాల్లోని శ్రీశ్రీశ్రీ ఎల్లమ్మ మరియు శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఆలయాల్లో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని, నియోజకవర్గంలో శాంతి, అభివృద్ధి, సౌభ్రాతృత్వం మరింతగా వెల్లివిరియాలని లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి అమ్మవారిని ప్రార్థించారు.ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ, బోనాల పండుగ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, ఘనమైన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. తరతరాలుగా కొనసాగుతున్న ఈ పవిత్ర పండుగను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ఆలయ కమిటీ సభ్యులు మరియు స్థానిక ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు

# వర్షం పడితే ఉడిపి హోటల్ ముందు గండం

బైక్ నడుపుతూ కింద జారిపడితే కైలాసం
పట్టించుకోని అధికారులపై స్థానికుల ఆగ్రహం






**మొయినాబాద్, ఆగస్టు 23 (ప్రజా జ్యోతి)** వర్షం పడితే రహదారిపై నీరు నిలిచి వాహనదారులకు ప్రమాదకరంగా మారుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని వాహనదారులు కాలినడక బాటసారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హిమాయత్‌నగర్ ఉడిపి హోటల్ ముందు బీజాపూర్ రహదారిపై వర్షం కురిసిన ప్రతిసారీ పెద్దఎత్తున నీరు నిలిచి చెరువును తలపిస్తోంది. బీజాపూర్ ప్రధాన రహదారి కావడంతో నిత్యం వందలాది వాహనాలు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తుంటాయి. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు వర్షపు నీటిలో రోడ్డుపై ఉన్న గుంతలు కనిపించక జారిపడే ప్రమాదం ఉందని స్థానికులు చెబుతున్నారు. వర్షం సమయంలో రహదారిపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదానికి దారితీసే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నీరు నిలిచిపోవడానికి కారణమవుతున్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించడంతో పాటు రహదారిపై ఉన్న గుంతలను పూడ్చి, వర్షపు నీరు సులభంగా వెళ్లేలా తగిన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. సమస్యను ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా శాశ్వత పరిష్కారం కనిపించడం లేదని స్థానికులు అంటున్నారు. మున్సిపల్ అధికారులు, చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు స్పందించిఉడిపి హోటల్ ముందు రహదారి సమస్యను వెంటనే పరిష్కరించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. రాజకీయ నాయకులు నిరంతరం ప్రజల మధ్య ఉండకపోయినా, ప్రజలకు ఇబ్బంది కలిగించే ఇలాంటి మౌలిక సమస్యలను పరిష్కరిస్తే చాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ప్రమాదం జరిగేలోపు అధికారులు స్పందించాలని కోరుతున్నారు,

# ఏ.రాజేష్ ముదిరాజ్ కుమార్తె వివాహ వేడుకలో ఎమ్మెల్యే

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, ఆగస్టు 23 ( ప్రజా జ్యోతి):** మచ్చబొల్లారం సంజీవరెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరిగిన మౌనిక--సాయికుమార్ వివాహ వేడుకకు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. రాజేష్ ముదిరాజ్ కుమార్తె మౌనిక వివాహానికి హాజరైన ఎమ్మెల్యే నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. వారు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. వివాహ వేడుకలో డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, భాస్కర్ రెడ్డి, కృష్ణ, మహేష్‌తో పాటు టీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, నాయకులు, కార్యకర్తల సమక్షంలో వివాహ వేడుక ఘనంగా జరిగింది.

# లెక్చరర్స్ కాలనీలో ఘనంగా 'గార్నిష్ కేఫ్' ఘనంగా ప్రారంభోత్సవం



**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 23 (ప్రజాజ్యోతి)** హయత్ నగర్ బొమ్మల గుడి రోడ్డులోని లెక్చరర్స్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన 'గార్నిష్ కేఫ్'ఆదివారం మనసురాబాద్, హయత్ నగర్ డివిజన్ ల కార్పొరేటర్లు కొప్పుల నరసింహారెడ్డి,కళ్లెం నవజీవన్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు కళ్లెం రవీందర్ రెడ్డి, బిజెపి స్పోక్ పర్సన్ రాణి రుద్రమదేవి ముఖ్య అతిథులుగా విచ్చేసి గార్నిష్ కేఫ్ నిర్వాహకులు టి. సాంబశివరావు,టి. వెంకటేష్ చౌదరి లతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా ప్రారంభించిన గార్నిష్ కేఫ్ స్థానికులకు మరింత ఆహ్లాదకరమైన ఫుడ్ డెస్టినేషన్ గా నిలవాలని ఆకాంక్షించారు. వినియోగదారులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో నాణ్యమైన ఆహారాన్ని అందించాలనే ఉద్దేశంతో నూతన కేఫ్‌ను ఆదరించాలని నిర్వాహకులు తుమ్మల సాంబశివరావు,టి. వెంకటేష్ చౌదరి కోరారు.

# అమ్మవారి ఆశీస్సులతో.. సకల సౌభాగ్యాలు కలగాలి



మహిళల సామూహిక కుంకుమార్చన కార్యక్రమంలో దీజీ్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కీర్తిరెడ్డి
ఆదివారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం శ్రీనగర్ కాలనీ సత్యసాయి నిగమంలో మహిళా సామూహిక కుంకుమార్చన కార్యక్రమం
కాశీకి కి చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక గురువులు స్వామి అభిషేక్ బ్రాహ్మచారి ఆధ్వర్యంలో ఈ సామూహిక కుంకుమర్చన పూజలు
పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళలు, యువతులు
ఈ కుంకుమర్చన కార్యక్రమంలో పాల్గొని అమ్మరికి ప్రత్యేక పూజలుంచేసి స్వామి అభిషేక్ గారి ఆశీర్వాదం తీసుకున్న కీర్తి రెడ్డి
సాధారణ స్వాగతం పలికి పూజా ఏర్పాట్లు చేసిన స్థానిక బీజెపి నాయకులు
కామెంట్స్
ఈ ఆషాడమాసంలో ఇంత పెద్ద ఎత్తున ఇలాంటి మంచి కార్యక్రమం నిర్వహించడం శుభ పరిణామం
ఒకేసారి ఇంత మంది. మహిళలతో కుంకుమార్చ చేయించడం దైవ శంకల్పమే
ఈ శ్రావణ మాసంలో మీ.., నా.. మనందరి పూజలు ఫలించాలని ఆశిస్తున్నా
ఈ ప్రోగ్రాం నిర్వకులను ప్రత్యేకంగా అభినందిస్తున్న
ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత - కీర్తిరెడ్డి

# రాష్ట్ర వ్యాప్త జాయింట్ యాక్షన్ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు,



ల పెండింగ్ డిమాండ్ల సాధనకై ఈ నెల 27/08/2026 నాడు ఇందిరాపార్కు వద్ద తలపెట్టిన భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ మరియు సన్నాహక సమావేశం నేడు హైదరాబాద్‌లోని టీఎన్‌జీఓస్ భవనంలో జరిగింది. తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ శ్రీ విక్రమ్ కుమార్ మరియు కన్వీనర్ శ్రీ ఎం.బి. కృష్ణ యాదవ్ సంయుక్త అధ్యక్షర్యంలో ఈ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో ఉద్యోగుల ప్రధాన డిమాండ్లపై విస్తృతంగా చర్చించారు. ప్రధానంగా పీఆర్సీ (గ్రా=జ) అమలు, 6 పెండింగ్ డీఏల (ఙ.గా.ం) విడుదల, సీపీఎస్ (జ్వా.నా.) రద్దు చేసి ఓపీఎస్ (గ్యా.నా.) పునరుద్ధరణ, ఉద్యోగ ఆరోగ్య కార్డుల (ఎముశ్రీష్ట్ర ఝుతీఎం) పూర్తిస్థాయి అమలు, ఉద్యోగుల పెండింగ్ బిల్లుల క్లియరెన్స్, అలాగే జీవో నెం. 25 సవరణ మరియు జీవో నెం. 190 అమలు వంటి వివిధ అంశాలపై చర్చించి, ఆగస్టు 27న ఇందిరాపార్కు వద్ద చేపట్టబోయే ఆందోళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్ణయించారు. ఈ సన్నాహక సమావేశంలో కో-కన్వీనర్లు శ్రీ శ్యామ్ సుందర్, శ్రీ రాంబాబు, శ్రీ ఎన్. నర్సింగ్ రావు, శ్రీ వి. సత్యనారాయణ మరియు కార్యవర్గ సభ్యులు శ్రీ కురాడి శ్రీనివాస్, శ్రీ ఎం.వి. రమణ, శ్రీమతి ఎంజుల రెడ్డి, డాక్టర్ జి. గాయత్రి దేవి, శ్రీమతి జి.ఎస్. చంద్ర జ్యోతి, శ్రీ ఎం. రవీందర్ తదితర ప్రముఖులు పాల్గొని ఉద్యమ భవిష్యత్తు కార్యాచరణపై తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ప్రభుత్వ ఉద్యోగుల, పెన్షనర్ల హక్కుల పరిరక్షణ కోసం అందరూ ఐక్యంగా ఉద్యమించాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు.

# బోనాల సందర్భంగా అమ్మవార్లకు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



అల్వాల్, ఆగస్టు 23 ( ప్రజా జ్యోతి ) బోనాల పర్వదినాన్ని పురస్కరించుకుని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ఆదివారం యాప్రాల్, జేఎస్‌ఎల్‌ఎన్ నగర్ పరిసర ప్రాంతాల్లోని పలు అమ్మవారి ఆలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవార్లను దర్శించుకున్నారు. శ్రీ మహంకాళి పోచమ్మ, బండ మైసమ్మ, నల్ల పోచమ్మ, రేణుక ఎల్లమ్మ, ఉజ్జయిని మహంకాళి, కట్టమైసమ్మ ఆలయాల్లో పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే.. నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని అమ్మవారిని ప్రార్థించారు. అనంతరం ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. భక్తిశ్రద్ధలతో బోనాల పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

# వెల్జాల్ లో 17వ రోజుకు చేరిన వృద్ధురాలి దీక్ష



**తలకొండపల్లి, ఆగస్టు 23 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని వెల్జాల్ గ్రామంలో 17వ రోజు కూడా నిరసన ప్రదర్శన కొనసాగింది. గ్రామానికి చెందిన ఆయిల్ బొజ్జమ్మ తమ వారసుల భవిష్యత్తు కోసం శేఖర్ గౌడ్,రవి గౌడ్ లకు సాగు నిమిత్తం పొలాన్ని అప్పగించారు. అయితే కొందరు వ్యక్తులు అక్రమ మార్గంలో ఈ భూమిని తమ పేరిట పట్టా చేయించుకున్నారని బొజ్జమ్మ ఆరోపించారు. తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకుని తమ భూమిని తిరిగి ఇప్పించాలని కన్నీటి పర్యంతమయ్యారు. బొజ్జమ్మ దీక్షకు వెల్జాల్ గ్రామ ప్రజలు, యువకులు, పెద్దలు పూర్తి మద్దతు ప్రకటించారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సుల్తాన్ (రామ్) ఆధ్వర్యంలో గ్రామస్తులు దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ అక్రమంగా పట్టా చేసిన భూమిని వెంటనే రద్దు చేసి బాధితుల పేరిట నమోదు చేయాలని డిమాండ్ చేశారు. న్యాయం జరిగే వరకు పోరాటం ఆపబోమని స్పష్టం చేశారు. అక్రమ పట్టాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ భూ వ్యవహారంపై రెవెన్యూ (ఎమ్మార్వో), పోలీస్ ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు తిరుమణి రాఘవేందర్ గౌడ్, బొమ్మ శంకరయ్య, రాచమల్ల భాస్కర్, తిరుపతి, రవి గౌడ్, యాదయ్య గౌడ్, సాయి, సుల్తాన్, శంకర్, శేఖర్, లచ్చయ్య గౌడ్, అనిల్ గౌడ్, వెంకటయ్య, గోపాల్, యాదగిరి, నరసింహ, శ్రీను, మహేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు వరంగా మారిన సీఎంఆర్ఎఫ్

సీఎంఆర్ఎఫ్‌ను నిరుపేదలందరూ సద్వినియోగం చేసుకోవాలి
తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ రెడ్డి



**తలకొండపల్లి,ఆగస్టు 23 (ప్రజాజ్యోతి):** సీఎంఆర్ఎఫ్ పథకంతో నిరుపేదలకు ఎంతో మేలు జరుగుతోందని తలకొండపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు,లింగరావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. లింగరావుపల్లి గ్రామానికి చెందిన బొచ్చుపల్లి పెద్ద జంగయ్యకు రూ. 60,000 సీఎంఆర్ఎఫ్ చెక్కును కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ఆదివారం లబ్ధిదారునికి అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు. అనారోగ్యంతో బాధపడేవారు తమ దృష్టికి తీసుకొస్తే వెంటనే సీఎంఆర్ఎఫ్ మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు భాస్కర్ రెడ్డి,పోతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి,బసప్ప,శేఖర్ గౌడ్,యాదయ్య,జంగయ్య,శ్రీధర్,రబ్బానీ,శివారెడ్డి,నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల సాకారం చేయడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

ఎల్కగూడలో లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన చేవెళ్ల కాంగ్రెస్ ఇన్‌చార్జి
యెన్కెపల్లి దేవి కన్వెన్షన్‌లో మోత్కుపల్లి సర్పంచ్ సంపూర్ణ రాములు కుమారుని పెళ్లి వేడుకలో పాల్గొన్న భీమ్ భరత్



**మొయినాబాద్, ఆగస్టు 23 (ప్రజా జ్యోతి)** పేదల సొంతింటి కలను సాకారం చేయడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పామెన భీమ్ భరత్ అన్నారు. మొయినాబాద్ మండలం ఎల్కగూడ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తిచేసుకున్న లబ్ధిదారులు దామరపల్లి రాజు చంద్రయ్య, మాజిదా బేగం ఒముక్తదిర్ కుటుంబాల నూతన గృహప్రవేశ కార్యక్రమాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా పేదల ఇళ్ల నిర్మాణం పూర్తికావడం, వారు నూతన గృహాల్లోకి ప్రవేశించడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి చేవెళ్ల నియోజకవర్గ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు. అనంతరం యెన్కెపల్లి దేవి కన్వెన్షన్‌లో జరిగిన మోత్కుపల్లి సర్పంచ్ సంపూర్ణ రాములు కుమారుని వివాహ వేడుకలో భీమ్ భరత్ పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్, మొయినాబాద్ మండలం మాజీ అధ్యక్షుడు మానయ్య, మండల పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ, బిక్షపతి, లేబర్ సెల్ నాయకులు శంకర్ గౌడ్, మినాజుద్దీన్, అల్తాఫ్, కుద్బుద్దీన్ గూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేరాజ్, విజయ్ కుమార్, జి. ప్రభాకర్, కె. భిక్షపతి, తోలుకట్ట యాదయ్య, నిసార్ అలీ, షమీ, ఏ. యాదయ్యతో పాటు సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

**తెలంగాణ గెజిటెడ్ హెడ్మాస్టర్స్ అసోసియేషన్ డిమాండ్**

**హైదరాబాద్, ఆగస్ట్ 23 (ప్రజా జ్యోతి) :** పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ గెజిటెడ్ హెడ్మాస్టర్స్ అసోసియేషన్(టీజీహెచ్ఎంఏ) డిమాండ్ చేసింది. ఆదివారం టీజీహెచ్ఎంఏ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో 2025 ఆగస్టు 21న జీహెచ్ఎం ప్రమోషన్లు పొందిన పలువురు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీజీహెచ్ఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ నజీముద్దీన్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకుంటున్న చర్యలను అభినందించారు. ఒకే కలం పోటుతో 32 వేల ప్రమోషన్లు కల్పించడం, పాఠశాలల్లో స్కావెంజర్లను నియమించడం, ఒకే సంవత్సరంలో రెండుసార్లు జీహెచ్ఎం ప్రమోషన్లు ఇవ్వడం విద్యాశాఖలో ముఖ్యమంత్రి తీసుకున్న కీలక నిర్ణయాలని నజీముద్దీన్ పేర్కొన్నారు. అయితే ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులకు సంబంధించిన పలు సమస్యలు ఇంకా పరిష్కారం కావాల్సి ఉందన్నారు. ఈ



సందర్భంగా ఆయన పలు డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. రెండో పీఆర్సీ నివేదికను ఎలాంటి జాప్యం లేకుండా అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను ఏకకాలంలో ప్రకటించాలని కోరారు. 2003 డీఎస్సీ ఉద్యోగులను సీపీఎస్ నుంచి ఓపీఎస్‌లోకి తక్షణమే మార్చాలని, పాఠశాలల పర్యవేక్షణకు ప్రతి మండలానికి ఇద్దరు ఎంఈఓలను నియమించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 750 జీహెచ్ఎం పోస్టులను ప్రమోషన్ల ద్వారా భర్తీ చేయడంతో పాటు, అప్‌గ్రేడ్ అయిన 267 పాఠశాలల్లో జీహెచ్ఎం ప్రమోషన్లకు అవకాశం కల్పించాలని కోరారు. టెట్ అర్హత మార్కులను తగ్గించాలని, ఈహెచ్ఎస్‌ను త్వరితగతిన అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. రిటైర్డ్ ఉద్యోగులు, ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఏరియర్స్ కోసం నెలకు రూ.2,000 కోట్లు కేటాయించాలని కోరారు. అదేవిధంగా తెలంగాణలోని అన్ని పాఠశాలల్లో బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని అమలు చేయాలని నజీముద్దీన్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో 33 జిల్లాల గెస్ట్ ప్రధానోపాధ్యాయులతో పాటు టీజీహెచ్ఎంఏ సంఘ సభ్యులు, జిల్లా, రాష్ట్ర బాధ్యులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, భూక్య శ్రీనునాయక్, జాకా వెంకటేశం, వేణుగోపాల్, రవీందర్, ఈరన్న, కమలాదేవి, తడక రాజు, బుధదేవ్, ప్రదీప్ కుమార్ తదితర జీహెచ్ఎంలు పాల్గొన్నారు.

# బాహుబలి బిల్డింగ్‌ను టచ్ చేస్తే బలవంతులు ఎవరు లేరా?

అంత ఎత్తుకు అక్రమ నిర్మాణం.. అడ్డుకునే అధికారి ఎవరు?
బాహుబలి బిల్డింగ్‌కు బలమిచ్చే చేతులు ఎవరివి?
నిబంధనలకు బాహుబలి బిల్డింగ్ సవాల్.. అధికారులు మౌనం ఎందుకు?
చట్టం ముందు అందరూ సమానమే.. మరి ఈ నిర్మాణానికి మినహాయింపు ఎందుకు?
బాహుబలి బిల్డింగ్ వెనుక బడాబాబుల హస్తం ఉందా?
అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట ఎక్కడ.. బాహుబలి బిల్డింగ్‌పై చర్యలు ఎప్పుడు?
బాహుబలి బిల్డింగ్‌పై చర్యలకు ఎవరు అడ్డు.. అధికారులకు ఎందుకు వెనుకడుగు?
కళ్లముందే అక్రమ కట్టడాలు.. మౌనం పాటిస్తున్న మున్సిపల్ అధికారులు
టౌన్ ప్లానింగ్ అధికారి ఎక్కడ
అక్రమ నిర్మాణాలపై పర్యవేక్షణ ఏది?
డ్రైనేజీ లేదు.. డ్రైనేజీ నీరు ఎక్కడికి పోవాలి?
111 జీవోను కాంగ్రెస్ ప్రభుత్వం ఎత్తివేసిందా.. లేక మొయినాబాద్ మున్సిపల్ అధికారులు ఎత్తివేశారా?
111 జీవో అమల్లో ఉన్నా.. మొయినాబాద్‌లో అక్రమ కట్టడాలు ఎలా?

**మొయినాబాద్, ఆగస్టు 23 (ప్రజా జ్యోతి)**మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో నిర్మాణ నిబంధనల అమలుపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మున్సిపాలిటీ పరిధిలో అనేక నిర్మాణాలు నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్నాయనే ఆరోపణలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి. ముఖ్యంగా భారీగా నిర్మిస్తున్న ఓ భవనాన్ని స్థానికులు 'బాహుబలి బిల్డింగ్'గా పేర్కొంటూ, దీనిపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు. భవన నిర్మాణానికి అవసరమైన అనుమతులు, నిర్మాణ పరిమితులు, పార్కింగ్, డ్రైనేజీ తదితర అంశాలను సంబంధిత అధికారులు పరిశీలించాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు. నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు మున్సిపాలిటీ పరిధిలో టౌన్ ప్లానింగ్ విభాగం పర్యవేక్షణపై కూడా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కళ్లముందే నిర్మాణాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే



ఆరోపణలు ఉన్నాయి. అలాగే జీవో 111 అమలులో ఉన్న ప్రాంతాల్లో నిర్మాణాలపై నిబంధనలు, వాటి ప్రస్తుత చట్టపరమైన స్థితిపై అధికారులు స్పష్టత ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు. డ్రైనేజీ సదుపాయాలు లేని నిర్మాణాలకు అనుమతులు ఎలా వస్తున్నాయనే అంశంపైనా సమగ్ర విచారణ జరపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు స్పందించి నిర్మాణాల అనుమతులు, నిబంధనల ఉల్లంఘనలపై పారదర్శకంగా తనిఖీలు నిర్వహించి, తప్పులు ఉంటే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని నిర్వీర్యం చేసిన కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు

**విద్యార్థుల భవిష్యత్తు కోసం ఆగష్టు 24, 25 తేదీల్లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు నిరాహార దీక్ష**
**బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్**

రాజేంద్రనగర్, ఆగష్టు 23 (ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు ఈ నెల 24, 25 తేదీల్లో 48 గంటల పాటు నిరాహార దీక్ష చేపట్టనున్నారని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్ వెల్లడించారు. రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, మాజీ మేయర్ బండ కార్తీక రెడ్డి, రాష్ట్ర యువమోర్చా అధ్యక్షులు గణేష్ కుంధే, యువమోర్చా నాయకులు తదితర నాయకులు పాల్గొన్నారు.

**విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వాల చెలగాటం**

రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిపోయిందని వీరేందర్ గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుతం ముఖ్యమంత్రి మరియు విద్యాశాఖ మంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశాయని విమర్శించారు. ప్రభుత్వాలు నిధులు విడుదల చేయకపోవడంతో సుమారు 20 లక్షల మంది విద్యార్థుల చదువులు తీవ్ర సంక్షోభంలో పడ్డాయని పేర్కొన్నారు.



ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మరియు నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఉన్నత చదువులు పూర్తి చేసుకున్నప్పటికీ సర్టిఫికెట్లు కళాశాలల్లోనే నిలిచిపోవడంతో ఉద్యోగ అవకాశాలను కోల్పోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

**ఉధృతంగా యువమోర్చా పోరాటం -- 5 లక్షల మంది విద్యార్థుల సంతకాల సేకరణ**

ఈ విద్యా సంక్షోభంపై స్పందించిన భారతీయ జనతా యువమోర్చా, రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మండలం, జిల్లాలోని విద్యా సంస్థలను సందర్శించి విద్యార్థుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఇప్పటివరకు దాదాపు 5 లక్షల మంది విద్యార్థుల నుంచి సంతకాల సేకరణ నిర్వహించి రాష్ట్ర నాయకత్వానికి అందజేయడం జరిగింది.

**పోలీసు ఆంక్షలు అప్రజాస్వామికం -- బీజేపీ**

**కార్యాలయంలోనే నిరాహార దీక్ష**

విద్యార్థుల న్యాయమైన హక్కుల సాధన కోసం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు ప్రజాస్వామ్యబద్ధంగా తలపెట్టిన నిరాహార దీక్షకు పోలీసులు అనుమతి నిరాకరించడం దారుణమని మండిపడ్డారు. గతంలో ఇందిరాపార్క్ లేదా ధర్నా చౌక్ వద్ద కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె. లక్ష్మణ్, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులు, ప్రజా సమస్యలపై ఎన్నో పోరాటాలు, దీక్షలు నిర్వహించారని గుర్తుచేశారు; ఇప్పుడు కూడా విద్యార్థుల సమస్యలపై దీక్ష చేపడితే కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకుని అనుమతి నిరాకరించడం శోచనీయమని పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్బంధాలు, ఆంక్షలకు బీజేపీ వెనకడుగు వేయబోదని, ముందుగా నిర్ణయించిన ప్రకారం ఈ నెల 24, 25 తేదీల్లో బీజేపీ రాష్ట్ర కార్యాలయం ఆవరణలోని పార్కింగ్ ప్రాంగణంలోనే రాంచందర్ రావు నిరాహార దీక్ష చేపడతారని స్పష్టం చేశారు.

తెలంగాణ విద్యార్థి లోకానికి బీజేపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, విద్యార్థుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు రాజీలేని పోరాటం చేస్తామని వీరేందర్ గౌడ్ స్పష్టం చేశారు. విద్యార్థులు ఎవరూ అధైర్యపడవద్దని, సమస్యల పరిష్కారానికి బీజేపీ పూర్తి స్థాయిలో పోరాడుతుందని పిలుపునిచ్చారు.

# హయత్ నగర్ లో ఘనంగా భీష్మ ఇంటర్నేషనల్ ప్లే స్కూల్ ప్రారంభోత్సవం

**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 23 (ప్రజాజ్యోతి)** హయత్ నగర్ భాగ్యలత కాలనీ కమాన్ లో గల బ్యాంక్ ఆఫ్ బరోడా పై అంతస్తు లో నూతనంగా భీష్మ ఇంటర్నేషనల్ ప్లే స్కూల్ ను ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారుల బాధ్యతను వ్యక్తిగత శ్రద్ధతో పర్యవేక్షించేందుకు భాగ్యలత కామన్ లోపల భీష్మ ఇంటర్నేషనల్ ప్లే స్కూల్ పేరుతో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం భీష్మ ఇంటర్నేషనల్ ప్లే స్కూల్ నిర్వాహకులు కోటేశ్వరరావు మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యాబోధన చేయడమే కాకుండా కమ్యూనికేషన్స్ స్కిల్స్, భవిష్యత్తు కోసం ఎలాంటి బంగారు బాటలు వేసుకోవాలి, ఎలాంటి మంచి అలవాట్లను అలవర్చుకోవాలి, ఎలాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి, క్లాస్ రూమ్ లో పుస్తకాలతో కుస్తీలు పట్టకుండా విభిన్నమైన ఆలోచనలతో అద్భుతాలు ఎలా సాధించవచ్చు తాము తర్ఫీదు అందిస్తామన్నారు. బ్రిటిష్ కాలం నాటి విద్యా వ్యవస్థను నేటికీ అమలు చేస్తుండడంతో కేవలం జీతగాలను తయారుచేసే కొన్ని విద్యాసంస్థల వలన విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుంది అన్నారు. హయత్ నగర్ భాగ్యలత లో భీష్మ ఇంటర్నేషనల్ ప్లే స్కూల్ మొదటి బ్రాంచ్ ప్రారంభించడం జరిగిందని, త్వరలో నగరవ్యాప్తంగా మరిన్ని బ్రాంచీలు ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు.



# శ్రావణ బోనాల ఉత్సవాల్లో ప్రత్యేక పూజలు



**బోయిన్‌పల్లి, ఆగస్టు 23 (ప్రజా జ్యోతి):** శ్రావణమాస బోనాల జాతరలో భాగంగా కంటోన్మెంట్ బోర్డు 3వ వార్డు అన్నానగర్ చౌరస్తాలోని శ్రీ దేవి నల్లపోచమ్మ, పెద్దమ్మ, రేణుక ఎల్లమ్మ, బీరప్ప దేవాలయాలను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్‌తో కలిసి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.
ఈ కార్యక్రమంలో పీసీసీ మాజీ కార్యదర్శి రాజేష్ యాదవ్, ఆలయ జాతర కమిటీ సభ్యులు అన్నానగర్ మురళి, శ్రీనివాస్ ముదిరాజు, నాగరాజు, వార్డు అధ్యక్షుడు మహేష్, ఆదిత్య యాదవ్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు

# బాలికలకు భరోసా ఏది!

**-విద్యార్థినిని వేధించిన అధ్యాపకుడిపై కేసు నమోదు చేయాలి**
**-అంబేద్కర్ ప్రజా సంఘం జిల్లా కన్వీనర్ బిజె**

**తాండూరు ఆగస్టు 23 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని ఓ కళాశాలలో అధ్యాపకుడిగా విధులు నిర్వహిస్తున్న వ్యక్తి ఓ బాలికను వేధించి ఇబ్బందిలకు గురిచేసిన వ్యక్తిపై పోలీసులు పోక్సో కేసు నమోదు చేసి చట్టపరంగా శిక్షించాలని అంబేద్కర్ ప్రజా సంఘం జిల్లా కన్వీనర్ బుడగ జంగం వెంకటేష్ డిమాండ్ చేశారు. విద్య బుద్ధులు నేర్పాల్సిన అధ్యాపకుడి బుద్ధి గడ్డి తిని పశువుల మారి విద్యార్థినిని వేధించడం ఏమిటని ప్రశ్నించారు. ఓవైపు పోలీసులు విద్యార్థులకు భరోసా కల్పించే విధంగా చైల్డ్ లైన్, షీ టీం అంటూ భరోసా కల్పిస్తున్న వేల ఎందుకిలా జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఆధ్యాపకుడు స్థాయిలో ఉండి కూడా ఇలా వ్యవహరించడం బాధాకరమని చెప్పారు. బాలికను మానసికంగా హింసించి ఫోన్ వాట్స్ అప్ ద్వారా ఇబ్బందులకు గురిచేసిన అధ్యాపకుడి పై పోలీసులు ఫోక్సో కేసు నమోదు చేసి చట్టపరమైన చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# పాప హరీశ్వరునికి ప్రత్యేక పూజలు

**బాసర :** బాసర ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ పాపహరేశ్వర ఆలయంలో ఆదివారం శ్రావణమాసం ఏకాదశి సందర్భంగా స్వామివారికి అర్చకులు నాగేష్ అప్ప ఆధ్వర్యంలో రుద్రాభిషేకం,అన్నపూజ, హర్చన,హారతి విశేష పూజలు ఘనంగా నిర్వహించారు. భక్తులందరికీ అన్న దానం నిర్వహించారు సోమ వారం రోజు శ్రీ పాప హరేశ్వర నూతన ఆలయ కమిటీ కార్యవ ర్గాన్ని ఎన్నుకుంటామని సర్పంచ్ తీగల వెంకటేష్ గౌడ్,విడిసి అధ్యక్షుడు లింగారావు ఒక ప్రకటనలో తెలిపారు.ఇట్టి కార్యక్రమా నికి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలనీ కోరారు.

# సింగరేణిలో మారు పేర్ల సమస్యను వెంటనే పరిష్కరించాలి

**సింగరేణి యాజమాన్యానికి విశ్రాంత ఉద్యోగుల సంఘం**

**మంచిర్యాల :** సింగరేణి కంపెనీలో గత కొన్ని సంవత్సరాలుగా కార్మికులు ఎదుర్కొంటున్న మారు పేర్ల సమస్యను వెంటనే పరిష్కరించాలని సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేసింది. మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సంఘం సమావేశంలో ఈ మేరకు తీర్మానించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, సింగరేణిలో అనేక సంవత్సరాలుగా విధులు నిర్వహించిన ఉద్యోగుల పేర్లలో ఉన్న మారు పేర్ల కారణంగా ఉద్యోగ సంబంధిత హక్కులు, వారసత్వం, కారుణ్య నియామకాలు, సర్వీస్ ప్రయోజనాలు, ఇతర సంక్షేమ పథకాల విషయంలో కార్మిక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ఉద్యోగి నిరంతర సేవా రికార్డులు, సర్వీస్ వివరాలు, అందుబాటులో ఉన్న ఆధారాలను పరిగణనలోకి తీసుకొని మానవతా దృక్పథంతో మారు పేర్ల సమస్యను పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న విజిలెన్స్ కేసులను కూడా త్వరితగతిన పరిష్కరించి బాధిత కార్మిక కుటుంబాలకు న్యాయం చేయాలని సింగరేణి సీఎండీ బి. ప్రకాష్ జ్యోతి, డైరెక్టర్లకు సమావేశం లో విజ్ఞప్తి చేశారు .ఈ సమావేశంలో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం, తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, గౌరవ అధ్యక్షుడు రాళ్లబండి రాజన్న, ప్రధాన కార్యదర్శి పుదారి నర్సయ్య, ఉపాధ్యక్షులు ఏ. గంగన్న, ఎన్. సదాశివ, బుర్ల జ్ఞాని, సలహాదారు ఎం. అంజయ్య,

# చిన్న రావిరాలలో ఘనంగా బోనాల పండుగ వేడుకలు

అన్ని ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించిన సర్పంచ్ పబ్బతి బాలకిషన్ గౌడ్



అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 23 (ప్రజాజ్యోతి) అబ్దుల్లాపూర్‌మెట్టు మండలం పరిధిలోని చిన్న రావిరాల గ్రామపంచాయతీలో బోనాల పండుగ వేడుకలను భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడగా, పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు, యువతులు సాంప్రదాయ దుస్తులు ధరించి తలపై బోనాలను ఎత్తుకొని అమ్మవారి ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.ఉదయం నుంచే గ్రామంలో పండుగ సందడి కనిపించింది. మహిళలు కొత్త చీరలు ధరించి, సంప్రదాయ ఆభరణాలతో అలంకరించుకుని బోనాలతో ఆలయాల వైపు తరలివెళ్లారు. డప్పుల మోతలు, భక్తిగీతాలు, అమ్మవారి నామస్మరణలతో గ్రామ పరిసరాలు మార్మోగాయి. చిన్నారులు, యువత, పెద్దలు సైతం ఉత్సాహంగా పాల్గొనడంతో పండుగ వాతావరణం మరింత శోభాయమానంగా మారింది.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగలో మహిళల పాత్ర ప్రత్యేకమైనది. అమ్మవారికి భక్తితో బోనం సమర్పించడం, పూజా కార్యక్రమాల్లో పాల్గొనడం, కుటుంబ సభ్యుల క్షేమం కోసం మొక్కులు చెల్లించడం వంటి కార్యక్రమాల్లో మహిళలు ముందుండడం ఆనవాయితీగా వస్తోంది. తరతరాలుగా వస్తున్న ఈ సంప్రదాయాన్ని నేటి తరం మహిళలు, యువతులు కూడా కొనసాగిస్తూ తెలంగాణ సంస్కృతిని చాటిచెబుతున్నారు.బోనం అంటే కేవలం అమ్మవారికి సమర్పించే నైవేద్యం మాత్రమే కాకుండా, గ్రామ ప్రజల భక్తి, విశ్వాసం, ఐక్యతకు ప్రతీకగా భావిస్తారు. పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని, కుటుంబాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని, గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ అమ్మవారికి బోనాలు సమర్పించడం తెలంగాణ పల్లె సంస్కృతిలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది.తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబం.తెలంగాణలో బోనాల పండుగకు విశిష్టమైన ప్రాధాన్యం ఉంది. ఆషాఢ మాసంలో నిర్వహించే ఈ పండుగ సందర్భంగా నగరాలు, పట్టణాలు, గ్రామాల్లోని అమ్మవారి ఆలయాలు ప్రత్యేకంగా అలంకరించబడతాయి. భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు చేరుకుని అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకుంటారు. పోతరాజుల విన్యాసాలు, డప్పుల చప్పుళ్లు, శివసత్తుల నృత్యాలు, భక్తుల జైజైధ్వానాలతో బోనాల వేడుకలు ఉత్సాహభరితంగా సాగుతాయి.చిన్న రావిరాలలోనూ ఇదే తరహాలో పండుగ సందడి నెలకొంది. గ్రామంలోని వీధులు, ఆలయ పరిసరాలు భక్తులతో కళకళలాడాయి. పండుగ సందర్భంగా మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలతో తరలివెళ్లడం చూపరులను ఆకట్టుకుంది. యువతులు సైతం సంప్రదాయ దుస్తులు ధరించి ఉత్సాహంగా పాల్గొనడంతో గ్రామంలో ఆధ్యాత్మికతతో పాటు పండుగ శోభ సంతరించుకుంది.భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు.బోనాలను సమర్పించేందుకు అమ్మవారి ఆలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చిన్న రావిరాల గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో అవసరమైన ఏర్పాట్లు చేశారు. భక్తుల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టడంతో పాటు ఆలయ పరిసరాల్లో పరిశుభ్రత, ఇతర మౌలిక సదుపాయాలపై దృష్టి సారించారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సర్పంచ్ పబ్బతి బాలకిషన్ గౌడ్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో బోనాల పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.బోనాల పండుగ సందర్భంగా చిన్న రావిరాల గ్రామంలో నెలకొన్న ఆధ్యాత్మిక వాతావరణం, మహిళల సంప్రదాయ వస్త్రధారణ, బోనాలతో ఆలయాలకు తరలివెళ్లిన దృశ్యాలు పండుగకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలంగాణ పల్లె సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా బోనాల వేడుకలు ఘనంగా కొనసాగాయి.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సద్దుపల్లి శిరీష శివారెడ్డి,వార్డు సభ్యులు బండారు అనిత మల్లేష్, ఆకిటి రామకృష్ణారెడ్డి, అభవతి బాలయ్య,నా రెడ్డి రిషిత సతీష్ రెడ్డి, రాపోలు మల్లేష్, బండారి సత్యనారాయణ, చెరుకు భాగ్యలక్ష్మి, గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# క్యామ మల్లేష్‌ను పరామర్శించిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 23(ప్రజాజ్యోతి)** ఇటీవల అనారోగ్యానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి క్యామ మల్లేష్‌ను బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఐపీఎస్ అధికారి డా. ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్ పరామర్శించారు. ఆదివారం మల్లేష్ నివాసానికి వెళ్లిన ఆయన ఆరోగ్య పరిస్థితిని, యోగక్షేమాలను ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు.మల్లేష్ త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని తిరిగి ప్రజాక్షేత్రంలో చురుగ్గా పాల్గొనాలని ప్రవీణ్‌కుమార్ ఆకాంక్షించారు. ఆరోగ్యంపై తగిన జాగ్రత్తలు తీసుకుంటూ వైద్యుల సూచనలు పాటించాలని సూచించారు.ఈ సందర్భంగా ఇరువురు కొద్దిసేపు వివిధ అంశాలపై ముచ్చటించారు.ఈ పరామర్శ కార్యక్రమంలో బీఆర్ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ బూడిద రాంరెడ్డి, బండరావిరాల గ్రామ పంచాయతీ సర్పంచ్ కందికంటి విజయ్‌కుమార్,ఎం.సి. కేశవరావు,ఆందోజు శంకరాచారి,కొమ్ము శ్రీనివాస్ యాదవ్, పూదరి అంజన్‌కుమార్, మహేష్‌చారి,ముదిగొండ వెంకట్, బండరావిరాల గ్రామ ఉపసర్పంచ్ దూస శంకర్ ముదిరాజ్, వార్డు సభ్యులు కన్నె భారత్ యాదవ్, ఎడవెల్లి సుష్మిత--రమేష్ గుప్తా, గుండ్ల భవానీ--శివ ముదిరాజ్, నాయకులు గుండ్ల సతీష్ యాదవ్, కందికంటి మధు, ఒంగూరి రమేశ్, ఏర్పుల నరేందర్, కందికంటి అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కేరళ సంస్కృతిని ప్రతిబింబిస్తూ ఘనంగా ఓనం వేడుకలు

. బోయిన్‌పల్లిలో వైభవంగా నిర్వహణ.. ముఖ్య అతిథిగా కేరళ డీజీపీ ఎస్. శ్రీజిత్, ఐపీఎస్

. బోయిన్‌పల్లిలో నిర్వహించిన ఓనం వేడుకల్లో పాల్గొన్న కేరళ డీజీపీ ఎస్. శ్రీజిత్, ఐపీఎస్.

ఓనం వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన కేరళ వారసత్వాన్ని చాటిచెప్పే మహాబలి చక్రవర్తి వేషధారణ.

ఓనం వేడుకల్లో కేరళ సంప్రదాయ సాంస్కృతిక నృత్యాలు ప్రదర్శిస్తున్న మలయాళీలు.

**బోయిన్‌పల్లి, ఆగస్టు 23 (ప్రజాజ్యోతి):** కేరళ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పంటల పండుగ ఓనం వేడుకలు బోయిన్‌పల్లిలో ఘనంగా నిర్వహించారు.హైదరాబాద్ నాయర్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఎంఎంఆర్ గార్డెన్స్‌లో జరిగిన ఈ వేడుకలకు కేరళ డీజీపీ ఎస్. శ్రీజిత్, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు.కేరళ సంప్రదాయ దుస్తుల్లో హాజరైన డీజీపీకి మలయాళీలు ఘనస్వాగతం పలికారు. మహిళలు, యువత ప్రదర్శించిన సంప్రదాయ సాంస్కృతిక నృత్యాలు ఆకట్టుకున్నాయి.మహాబలి చక్రవర్తి వేషధారణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి మలయాళీలు సంప్రదాయ దుస్తుల్లో పెద్ద సంఖ్యలో తరలిరావడంతో బోయిన్‌పల్లి కేరళ పండుగ వాతావరణాన్ని తలపించింది.ఈ సందర్భంగా డీజీపీ ఎస్. శ్రీజిత్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో జరుగుతున్న ఓనం వేడుకలను చూస్తుంటే కేరళలోనే ఉన్న అనుభూతి కలుగుతోందన్నారు. ఇలాంటి సాంస్కృతిక వేడుకలను నిర్వహించడం ద్వారా భావితరాలకు మన సంప్రదాయాలు, సంస్కృతిపై అవగాహన కల్పించినట్లవుతుందని తెలిపారు. ఓనం పది రోజులపాటు వైభవంగా జరుపుకునే కేరళలో అతిపెద్ద పండుగల్లో ఒకటని పేర్కొన్నారు.తెలంగాణలో బతుకమ్మ, బోనాలు, ఆంధ్రప్రదేశ్‌లో సంక్రాంతి, తమిళనాడులో దీపావళి మాదిరిగానే ఓనం కేరళ సంస్కృతికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు.మన సంప్రదాయాల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం నగరంలో విద్యనభ్యసిస్తూ ప్రతిభ కనబరిచిన కేరళ విద్యార్థులను డీజీపీ అభినందించి బహుమతులు అందజేశారు.వేడుకల్లో భాగంగా కేరళ సంప్రదాయ 24 రకాల వంటకాలతో ఓనం విందును ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నాయర్ సర్వీస్ సొసైటీ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ సోమన్ నాయర్, ఉపాధ్యక్షుడు సంతోష్, కోశాధికారి అనిల్ కుమార్, మహిళా విభాగం ప్రతినిధి ధన్య మణికంఠన్, కార్యదర్శి డాక్టర్ అంజు నాయర్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ టెక్వాండో పోటీల్లో ఫిట్‌నెస్ టెక్వాండో అకాడమీ విద్యార్థుల స్వర్ణ విజయం

రిషి నాయక్, నిశాంత్‌కు బంగారు పతకాలు -- అకాడమీకి గర్వకారణం




**పరిగి, ఆగస్టు 23 (ప్రజాజ్యోతి):** భారతదేశంలోని పలు రాష్ట్రాల తోపాటు వివిధ దేశాల నుంచి సుమారు 1,200 మంది యువ క్రీడాకారులు పాల్గొన్న ప్రతిష్టాత్మక టెక్వాండో ఛాంపియన్‌షిప్‌లో ఫిట్‌నెస్ టెక్వాండో అకాడమీ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి స్వర్ణ పతకాలు సాధించారు. అకాడమీకి చెందిన రిషి నాయక్, నిశాంత్ తమ ప్రతిభతో పోటీల్లో విజయం సాధించి ఒక్కొక్కరు బంగారు పతకం కైవసం చేసుకున్నారు. దేశ, విదేశాల నుంచి వచ్చిన ప్రతిభావంతులైన క్రీడాకారులతో పోటీ పడుతూ రిషి నాయక్, నిశాంత్ సాధించిన ఈ విజయం అకాడమీతో పాటు వారి కుటుంబ సభ్యులు, అభిమానుల్లో ఆనందోత్సాహాలను నింపింది. క్రమశిక్షణ, కఠోర శ్రమ, అంకితభావం, పట్టుదలతోనే ఈ ఘన విజయం సాధ్యమైందని అకాడమీ నిర్వాహకులు తెలిపారు.

ఈ సందర్భంగా ఫిట్‌నెస్ టెక్వాండో అకాడమీ తరఫున మాస్టర్ కలీమ్ వుద్దీన్ విజేతలను అభినందిస్తూ, భవిష్యత్తులో నిర్వహించే పోటీల్లో కూడా మరింత మంది విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి స్వర్ణ పతకాలు సాధించి అకాడమీకి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. “పతకం అనేది కేవలం విజయం మాత్రమే కాదు... దాని వెనుక ఉన్న కష్టం, క్రమశిక్షణ, అంకితభావానికి గుర్తింపు” అని పేర్కొన్నారు. రిషి నాయక్, నిశాంత్‌లు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధిస్తూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో భారతదేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని పలువురు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఇద్దరు స్వర్ణ పతక విజేతలకు అకాడమీ సభ్యులు అభినందనలు తెలుపుతూ, ఫిట్‌నెస్ టెక్వాండో అకాడమీ -- ఛాంపియన్లను తీర్చిదిద్దుతూ, ఉత్తమ వ్యక్తిత్వాలను నిర్మిస్తూ ముందుకు సాగుతోందని అన్నారు.




# భారీ మెజారిటీతో సాయి నగర్ కాలనీ నూతన కార్యవర్గం విజయం



అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 23 (ప్రజాజ్యోతి) భాగ్యలత ఫేజ్--1 పరిధిలోని సాయి నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికలు ఆదివారం ఉదయం 10 గంటలకు కమ్యూనిటీ హాల్‌లో ఘనంగా నిర్వహించబడ్డాయి. కాలనీవాసుల సమక్షంలో జరిగిన ఎన్నికల్లో నూతన కార్యవర్గం భారీ మెజారిటీతో విజయం సాధించింది.ఎన్నికల ఫలితాల ప్రకారం ప్రెసిడెంట్‌గా చి. రామచంద్రం, వైస్ ప్రెసిడెంట్‌గా వి. రామ్ రెడ్డి, జనరల్ సెక్రటరీగా యానాల కృష్ణా రెడ్డి, జాయింట్ సెక్రటరీగా బి. ప్రసాద్, ట్రెజరర్‌గా ఎ. భూపాల్ రెడ్డి ఎన్నికయ్యారు.ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా సాగగా, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఫలితాలు వెలువడిన అనంతరం విజేతలను కాలనీవాసులు ఘనంగా అభినందించారు. నూతన కార్యవర్గ సభ్యులకు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు తమపై నమ్మకం ఉంచి గెలిపించిన కాలనీవాసులకు కృతజ్ఞతలు తెలిపారు. కాలనీవాసుల సహకారంతో సంఘ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు.సాయి నగర్ కాలనీ ఎన్నికలు విజయవంతంగా ముగియడంతో నూతన కార్యవర్గ సభ్యులకు పలువురు ప్రముఖులు, కాలనీవాసులు అభినందనలు తెలియజేశారు.

# అక్కంపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం



యాలాల్ ఆగస్టు 23 ప్రజా జ్యోతి యాలాల మండలంలోని అక్కంపల్లి గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో భాగంగా లబ్ధిదారులు బుడగ జంగం మంగమ్మ సందీప్ కుమార్ నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్లు ఆదివారం స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. పేద కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేస్తూ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ గృహాల పథకం గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో మందికి ప్రయోజనం చేకూరుస్తోందని వారు పేర్కొన్నారు. పేదల కళ్లల్లో ఆనందం చూడటమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ఆరు గ్యారంటీ పథకాల అమలుతో తెలంగాణ స్వర్ణయుగంలా మారుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో... కరణం పురుషోత్తమరావు, పిఎసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహిపాల్ ముఖ్య నాయకులు కార్యకర్తలు గ్రామ కమిటీ ప్రెసిడెంట్ వెంకటయ్య సీనియర్ నాయకుడు మల్లప్ప ఉద్దెర మల్లప్ప రఘుచందర్ మైపాల్ నగేష్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# కబడ్డీ పోటీలలో కోటపల్లి విద్యార్థులకు ద్వితీయ బహుమతి



**కోటపల్లి,ఆగష్టు 23(ప్రజా జ్యోతి)** ఆదివారం రోజున తాండూర్ లో హిందూ ధార్మిక పరిషత్ , శ్రీ సాయి పుత్ర హోమ్స్ డెవలపర్స్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి కబడ్డీ పోటీలో కోటపల్లి మండలం నుంచి కెఆర్ డెవలపర్స్ బలపరిచిన కోటపల్లి జడ్పీహెచ్ఎస్ స్కూల్ విద్యార్థులు రన్నర్ కప్పు సాధించడం జరిగింది గ్రామీణ ప్రాంతంలో ఉన్నటువంటి విద్యార్థుల లో దాగివున్న ప్రతిభను వెలికితీయాలని తాండూరులో నిర్వహించినటువంటి కబడ్డీ పోటీలకు విద్యార్థులను ఈ క్రీడా పోటీలలో పాల్గొనే విధంగా ప్రోత్సహించడం జరిగింది దీనికి అనుగుణంగానే విద్యార్థులు మంచి ప్రతిభ కనపరిచి తాండూర్ నియోజకవర్గంలో కోటపల్లి విద్యార్థులు రన్నర్ కప్పును గెలుపొందడం ఎంతో గర్వకారణంగా అనిపించిందనీ పలువురు కొనియాడారు ఈ కార్యక్రమంలో, కెఆర్ డెవలపర్స్ అధినేత మాజీ ఎంపీపీ రాములు యాదవ్, కోటపల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్, పిఈటి, ప్రేమ్ కుమార్ సార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 80 ఏళ్ల స్వాతంత్ర్య ఫలాలు ఎవరు అనుభవిస్తున్నారు?

**కూడు.. గుడ్డ.. నీడ లేని కాలం ఎన్నాళ్లు ..!**

**తాండూరులో పాత బట్టల కొనుగోలుకు పెరుగుతున్న డిమాండ్**

**పాత బట్టలు దానం చేసే మనసు ఎందుకు మారిపోయింది!**

**రోడ్డుకు ఇరువైపులా పాత బట్టల అమ్మకాల జోరు**

**రూ 100 కే ఓ ఫ్యాంట్, షర్ట్**



తాండూరు ఆగస్టు 23, ప్రజా జ్యోతి :-భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఎనిమిది దశాబ్దాలు పూర్తైనా తరుణంలో సామాన్యుడి జీవితంలో మాత్రం మార్పు రాలేకపోయింది. ఒకప్పుడు స్వాతంత్ర్యం అంటే ప్రతి ఒక్కరికీ కూడు, గుడ్డ, నీడతో పాటు గౌరవంగా జీవించే అవకాశం లభిస్తుందని భావించారు. ఇప్పుడు కాలం మారింది సాంకేతికత అభివృద్ధి లో పరుగులు తీస్తోందని నగరాలు విస్తరిస్తున్నాయని చెప్పుకోవడం కోసం బాగానే ఉన్నప్పటికీ మరోవైపు పేద, మధ్యతరగతి కుటుంబాల జీవన వ్యయం రోజు రోజుకు పెరుగుతుండడంతో కనీస అవసరాల కోసం కూడా ఇబ్బందులు పడుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. పండుగలు శుభకార్యాలకు కూడా నూతన వస్త్రాలు కొనలేని బీద ప్రజలు, కార్మికులు పాత బట్టల కొనుగోలువైపు పరుగులు తీస్తున్నారు. ఎన్ని మార్టులు ఎన్ని రెడీమేడ్ వస్త్రాల దుకాణాలు వచ్చిన తాండూర్ పట్టణంలో మాత్రం పాత బట్టల దుకాణాల వైపు బీద ప్రజలు పరుగులు తీస్తున్నారు. గతంలో పాత బట్టలను పేద కుటుంబాలకు చెందిన ప్రజలకు దానం చేయడం, అవసరమైన వారికి అందించడం ఎక్కువగా కనిపించేది. ప్రస్తుతం పరిస్థితి కొంత మారింది. తక్కువ ధరకు దొరికే పాత బట్టల కోసం కొందరు కొనుగోలుదారులు ఆసక్తి చూపుతున్నారు. కొత్త దుస్తుల ధరలు పెరగడం, కుటుంబ ఖర్చులు అధికం కావడంతో పిల్లల చదువులు, వైద్యం, ఇంటి అద్దెలు, నిత్యావసరాల ధరలు పెరగడం వంటి కారణాలతో కొన్ని కుటుంబాలు దుస్తుల విషయంలోనూ పొదుపు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. పేదరికం ఎప్పుడూ ఒకే రూపంలో కనిపించదు. ఒకరి చేతిలో ఖరీదైన ఫోన్ ఉన్న ఇంట్లో పిల్లలకు కొత్త బట్టలు కొనలేని పరిస్థితి ఉండొచ్చు. బయటకు చూస్తే సాధారణ జీవితం కనిపించినా నెలాఖరులో ఇంటి ఖర్చులు నెట్టుకురావడం అనేక కుటుంబాలకు సవాలుగా మారుతోంది. కేవలం 100 రూపాయలతో ఒక ప్యాంటు షర్ట్ వస్తుండడంతో పాత బట్టల కొనుగోలుపై మక్కువ చూపిస్తున్నారు కార్మికులు వలస ప్రజలు. ఒకప్పుడు పండుగను శుభకార్యాల్లో ఉన్న సమయంలో కొత్త వస్త్రాలు తెచ్చుకునే దానికా కుటుంబాలకు చెందిన ప్రజలు పాత వస్త్రాలను పేద కుటుంబాలకు దానం చేసే ఆనవాయితీ ఏమైంది అంటూ ప్రశ్నించుకుంటున్నారు.

# అర్హులైన పేదలకు జర్నలిస్టులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించాలి.

**స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చొరవ తీసుకోవాలి.**

**లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన.**

**కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు నవీన్ కుమార్.**

**ధారూర్, ఆగస్టు 23( ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అర్హులైన పేద కుటుంబాలతో పాటు మండల జర్నలిస్టులకు వెంటనే కేటాయించాలని వికారాబాద్ జిల్లా కేవీపీఎస్ అధ్యక్షుడు రాయల్ నవీన్ కుమార్ ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. పేద కుటుంబం అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ఇళ్ల కేటాయింపు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.

ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తీసుకువస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా నిలుస్తున్న జర్నలిస్టులు



సమాజ సేవలో కీలక పాత్ర పోషిస్తున్నారని నవీన్ కుమార్ పేర్కొన్నారు. దశాబ్దాలుగా సొంత ఇంటి కోసం ఎదురుచూస్తున్న అర్హులైన జర్నలిస్టులకు ఇప్పటికీ ఇళ్ల సమస్య పరిష్కారం కాకపోవడం ఆవేదన కలిగిస్తోందన్నారు.

ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతంలోనే అర్హులైన జర్నలిస్టులు ఇళ్ల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉండటం విచారకరమని అన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకుని అర్హులైన జర్నలిస్టులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. పేదలు, జర్నలిస్టుల ఇళ్ల సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వికారాబాద్ జిల్లా కేవీపీఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని నవీన్ కుమార్ హెచ్చరించారు.

# ఎస్.ఐ. ఆర్. రెండో విడత ప్రక్రియలో ప్రతి ఒక్కరు భాగస్వాములు అవ్వాలి



ఎమ్మెల్యే రామరావ్ పటేల్



**బాసర :** ఎస్ ఐఆర్ రెండో విడత ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవ్వాలని ఎమ్మెల్యే రామరావ్ పటేల్ బిజెపి నాయకులకు కార్యకర్తలకు సూచించారు. ఆదివారం బైంసా పట్టణంలోని ఎస్ ఎస్ జిన్నింగ్ ఇండస్ట్రీలో బిజెపి బిఎల్ఎ 2 కార్యకర్తలచే ఎస్ ఐ ఆర్ పై రెండో విడత అసెంబ్లీ కార్యాశాల నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. సర్ ప్రక్రియతో బోగస్ ఓట్లకు ఇక తావుండదని, రెండో విడతలో ఏమైనా అనుమానాలు ఉంటే అధికారులకు తెలియజే యాలన్నారు. ఒకరికి ఒకచోట మాత్రమే ఓటు హక్కు కల్పించాల న్న ఉద్దేశంతో ఎన్నికల కమిషన్ సర్ ప్రక్రియ చేపట్టడం జరిగిందన్నారు. వలసదారులకు అడ్డుకట్ట వేసేందుకు, విదేశీయు లు చొరబడి ఇక్కడ ఉండకుండా చూడడానికి ఎస్. ఐ.ఆర్ ఎంతో దోహదపడుతుందన్నారు. అనంతరం ఎస్. ఐ ఆర్ స్టేట్ కో కన్వీనర్ సంజర్ల శ్రీనివాస్ జిల్లా అధ్యక్షులు రితీష్ రాథోడ్, సర్ జిల్లా ఇన్చార్ రావుల రామ్ నాథ్, ముధోల్ ఎస్. ఐ.ఆర్ ఇన్చార్జి పైడిపల్లి గంగాధర్, ఎస్ ఐ ఆర్ రెండో విడతలో చేపట్టాల్సిన అంశాలను వివరించారు.. కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ తుమోల్ల దత్తాత్రి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నారాయ ణరెడ్డి,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నారెడ్డి రవి పాండే, అసెంబ్లీ కన్వీనర్ తాడేవార్ సాయినాథ్ తో పాటు మండల బిజెపి అధ్యక్షులు, సర్పంచులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అమెరికా నిపుణుడితో విద్యార్థుల ఇంటరాక్టివ్ సెషన్

**మంచిర్యాల :** మంచిర్యాల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో అమెరికా నుంచి విచ్చేసిన పవన్‌కుమార్ విద్యార్థులతో ఇంటరాక్టివ్ సెషన్ ను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి పరిశ్రమ, వ్యాపార రంగాల్లోని ప్రస్తుత పరిస్థితులు, అవసరమైన నైపుణ్యాలు, భవిష్యత్ కెరీర్ అవకాశాలపై విలువైన అవగాహన కల్పించారు. విద్యార్థులు చదువుతో పాటు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ప్రాక్టికల్ నాలెడ్జ్, నైపుణ్యాల ను పెంపొందించుకోవాలని సూచించారు. వ్యాపార రంగంలో ఉన్న అవకాశాలు, సంస్థలు ఉద్యోగుల నుంచి ఆశించే నైపుణ్యాలు, భవిష్యత్‌లో అందుబాటులో ఉండే వివిధ కెరీర్ మార్గాలపై ఆయన వివరించారు. ఈ ఇంటరాక్టివ్ సెషన్ విద్యార్థులకు వాస్తవిక



అనుభవాల ఆధారంగా అవగాహన కల్పించడంతో పాటు భవిష్యత్ లక్ష్యాలను నిర్దేశించుకునేందుకు ఎంతగానో ఉపయోగపడింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జిక్రన్ సయ్యద్, లలిత, మమతతో పాటు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పింఛన్ ల పండుగ

**అర్హులైన మండల ప్రజలు స్వాధీనియోగం చేసుకోవాలి**

**కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దోరేటి సుధాకర్**



బంట్వారం 23 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో ఏండ్ల నుంచి నూతన పింఛన్ ల కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారుల కళ నెరవేరబోతుందని, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దోరేటి సుధాకర్ అన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,,, అర్హులైన మండల ప్రజలు ఈనెల 31 వరకు నూతన పింఛన్ అప్లికేషన్ చేసుకోవాలని కోరారు, పదేళ్ల తర్వాత నూతన పింఛన్ ల పంపిణీతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు,

# బస్టాండ్‌లో పిక్‌పాకెటింగ్ దొంగతనాలపై అప్రమత్తంగా ఉండాలి

**పరిగి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుండెపల్లి రామకృష్ణారెడ్డి**



**పరిగి, ఆగస్టు 23 (ప్రజాజ్యోతి):** పరిగి బస్టాండ్‌లో ఇటీవల పిక్‌పాకెటింగ్ దొంగతనాలు పెరుగుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పరిగి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుండెపల్లి రామకృష్ణారెడ్డి సూచించారు. ప్రయాణాల సమయంలో సెల్‌ఫోన్లు, పర్సులు, బంగారు నగలు వంటి విలువైన వస్తువులను జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని ఆయన కోరారు. బస్టాండ్‌లో రద్దీ ఎక్కువగా ఉండే సమయాల్లో దొంగలు సంచరిస్తున్నందున ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. పర్సులు, బ్యాగులను ముందువైపు ఉంచుకొని ప్రయాణించాలని, అపరిచిత వ్యక్తులతో అనవసరంగా మాట్లాడకుండా తమ వస్తువులపై నిరంతరం దృష్టి ఉంచాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, ప్రజల అప్రమత్తత ద్వారానే ఇటువంటి దొంగతనాలను అరికట్టవచ్చని రామకృష్ణారెడ్డి అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు, మిత్రులు అలాగే ప్రజలు జాగ్రత్తగా ఉండి తమ ఆస్తులను కాపాడుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# దేవనూర్ లో హైస్కూల్ నిర్మాణానికి హామీ ఇచ్చిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.





**యాలాల్ ఆగస్ట్ 23 ప్రజా జ్యోతి** యాలాల....దేవనూర్ గ్రామంలో ఆదివారం ఇందిరమ్మ ఇళ్ల ఓపెనింగ్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని, పేదల సొంత ఇంటి కలను ఇందిరమ్మ ఇళ్ల ద్వారా నెరవేరుస్తున్నామని అన్నారు. అనంతరం లబ్ధిదారులకు ఇళ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రేణుకా దేవి కిషన్ రావు ఎమ్మెల్యే ను మర్యాదపూర్వకంగా కలిసి గ్రామంలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు ఈ సందర్భంగా సర్పంచ్ రేణుకా దేవి కిషన్ రావు మాట్లాడుతూ గ్రామంలో హైస్కూల్ శిధిలావస్థకు చేరినందువల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, అలాగే అంగన్వాడీ భవనం అవసరం ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి స్పందిస్తూ... డ్వాక్రా మహిళా భవనం నిర్మాణం పూర్తయిన వెంటనే దేవనూర్ గ్రామంలో హైస్కూల్ నిర్మాణానికి తప్పకుండా సహకరిస్తానని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధి కోసం స్వార్థం లేకుండా కృషి చేస్తున్న సర్పంచ్ రేణుకా దేవి కిషన్ రావుకి గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు, ఉప సర్పంచ్ బోడ్కా మాధవి మల్లేషం , గ్రామ పెద్దలు, యువ నాయకులు కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికుల సౌకర్యార్థం 2. 50 లక్షలతో బస్ షెల్టర్ ప్రారంభం

**స్వర్గీయ గడ్డం శైలజ జ్ఞాపకార్థం**

**బస్ షెల్టర్ ప్రారంభించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**



మోమిన్ పేట్. ఆగస్టు 23 (ప్రజా జ్యోతి)

మోమిన్ పెట్ మండల కేంద్రంలో పాత బస్టాండ్ లో గడ్డం శైలజ జ్ఞాపకార్థం బస్ షెల్టర్ ను ముఖ్య అతిథిగా హాజరై స్పీకర్ గడ్డంప్రసాద్ కుమార్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ప్రయాణికుల సౌకర్యార్థం గడ్డం శైలజ జ్ఞాపకార్థం 2.50 లక్షల రూపాయలతో బస్ షెల్టర్ సొంత డబ్బుతో నిర్మాణం చేసిన మోమిన్ పేట్ గ్రామ సర్పంచ్ సంధ్య సుభాష్ గౌడ్ ను శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అభినందించారు ఆదివారం మోమిన్ పెట్ మండల కేంద్రంలోని పాత బస్టాండ్ లో ప్రయాణికులు నిల్చుండడానికి నీడ లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న దృశ్య ఈ బస్సు షెల్టర్ అందరికీ ఉపయోగకరంగా ఉంటుందని స్పీకర్ గడ్డంప్రసాద్ కుమార్ అన్నారు సేవా కార్యక్రమాలు చేయడం సంతోషకరమన్నారు ఇలాంటికార్యక్రమాలు చేయడానికి ప్రతి ఒక్కరు ముందుకు వస్తే గ్రామంలో ఇబ్బందులు లేకుండా ఉంటాయన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మన్నె శంకర్ యాదవ్ వికారాబాద్ డిపో మేనేజర్ నమ్రుత జిల్లా ప్రధాన కార్యదర్శి సిరాజుద్ది న్ నాయకులు మహంత్ స్వామి ఏ రాజ్ పాషా మైపాల్ వేమారెడ్డి అప్పర్ సోమారపు రవి ఆయా గ్రామాల సర్పంచులు నాయకులు పంచాయతీ వార్డు సభ్యులు పంచాయతి కార్యదర్శి మల్లేశం గౌడ్ కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# మధుబాలగా మారేందుకు?

బాలీవుడ్ లెజెండరీ హీరోయిన్ మధుబాల బయోపిక్‌ను అగ్ర దర్శకుడు సంజయ్‌లీలా భన్సాలీ ప్రకటించిన నాటినుంచీ.. మధుబాలగా మెప్పించే హీరోయిన్ ఎవరు? అనే ప్రశ్న బాలీవుడ్‌లో బలంగా వినిపిస్తున్నది. ఈ పాత్రలో ఫలానా హీరోయిన్ నటించనున్నదంటూ పలు హీరోయిన్ల పేర్లు కూడా వినిపించాయి. అయితే.. చివరకు మధుబాల పాత్రకు 'దురంధర్' బ్యూటీ సారా అర్జున్‌ని ఎంపిక చేసినట్టు సమాచారం. నటన, హావభావాలు, డ్యాన్స్ మూమెంట్స్, శరీరక భాష.. ఇలా అన్ని విషయాల్లోనూ మధుబాలను తలపించేందుకు సారా కఠినంగా శ్రమిస్తున్నట్టు బాలీవుడ్ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఈ పాత్ర కోసం ఆమె ప్రత్యేకంగా శిక్షణ కూడా తీసుకుంటున్నదట. సంజయ్‌లీలా భన్సాలీ సినిమాలు ఎంత గ్రాండియర్‌గా ఉంటాయో తెలిసిందే. ఈ చిత్రాన్ని ఆయన నిర్మిస్తుండగా, జస్మీత్ కె.రీన్ దర్శకత్వం వహిస్తున్నారు.






# ఇంటర్వెల్ బ్యాంగ్ భాగ్యనగరంలో?

'రాకా' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు అగ్ర కథానాయకుడు అల్లు అర్జున్. తన గత చిత్రాలకు భిన్నంగా, వైవిధ్యమైన కథ, కథనాలతో అత్యంత భారీగా దర్శకుడు అట్లీ రూపొందిస్తున్న ఈ చిత్రంపై దేశవ్యాప్తంగా భారీ అంచనాలే ఉన్నాయి. మాఫియా నేపథ్యంలో ఓ డాన్ చుట్టూ ఈ సినిమా కథ నడుస్తుందని సమాచారం. సైన్స్ ఫిక్షన్ అంశాలు కూడా ఈ కథలో ఉన్నట్టు వినికిడి. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం ముంబైలో జరుగుతున్నది. ఈ షెడ్యూల్ అనంతరం హైదరాబాద్ ఆర్ఎఫ్‌సీలో మరో షెడ్యూల్‌ని దర్శకుడు అట్లీ ప్లాన్ చేశారు. దీనికోసం ఓ భారీ సెట్‌ని కూడా నిర్మిస్తున్నారు. ఈ సెట్‌లోనే ఇంటర్వెల్ బ్యాంగ్‌ని చిత్రీకరిస్తారట. అలాగే, కొన్ని యాక్షన్ సన్నివేశాలను కూడా తీస్తారని తెలిసింది. దీపిక పదుకోన్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో మృణాళ్‌ఠాకూర్, జాన్వీ కపూర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. సన్ పిక్చర్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ పాన్ఇండియా సినిమాను నిర్మిస్తున్నది.



# స్వరాన్వేషణలో... 50 భాషల్లో 'వారణాసి' విడుదల

తెరపై కనిపించే తారలు వేరు... వాళ్లు పలికే సంభాషణలు పలికేవాళ్లు వేరు. మరి... తెరపై కనిపించే వ్యక్తి హావభావాలకు తగ్గట్టుగా సంభాషణలు పలికే వ్యక్తి కంఠస్వరం ఉండాలి కదా. ప్రస్తుతం రాజమౌళి అలా మ్యాచ్ అయ్యే 'వాయిస్'ల కోసం అన్వేషిస్తున్నారని సమాచారం. మహేశ్‌బాబు హీరోగా తాను తెరకెక్కిస్తున్న 'వారణాసి' కోసమే రాజమౌళి దాదాపు పదిహేను వందల మంది వాయిస్ ఆర్టిస్ట్‌లను పరిశీలించి, మ్యాచ్ అయ్యేవారితో డబ్బింగ్ చెప్పించాలని అనుకుంటున్నారట. ఇంతకీ 1500 మంది ఆర్టిస్ట్‌లు ఎందుకు అంటే... 'వారణాసి'ని ప్రపంచవ్యాప్తంగా 50 భాషల్లో విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారని టాక్. అంతర్జాతీయ స్థాయిలో తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని మిగతా భాషల్లోనూ అనువదించి, విడుదల చేస్తారు. సో... పాత్రలకు సరిగ్గా సరి పోయే గొంతులను ఎంపిక చేసి, ఆయా భాషల్లో డబ్బింగ్ చెప్పించాలనుకుంటున్నారట. ఇన్ని వాయిస్‌లంటే ఏఐ ద్వారా కూడా చేయొచ్చు. కానీ, భావోద్వేగాలు సహజంగా ఉండాలంటే మనుషులతోనే మాట్లాడించాలనుకుంటున్నారట. అందుకే 'రియల్ వాయిస్'లను ఎంపిక చేయాలనుకుంటున్నారని భోగట్టా. రాజమౌళి టీమ్ ప్రస్తుతం ఈ ఆడిషన్స్ చేసే పని మీద ఉందని తెలిసింది. ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ ఈ చిత్రంలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కేఎల్ నారాయణ, ఎస్ఎస్ కార్తికేయ నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా మొత్తం 120 దేశాల్లో 2027 ఏప్రిల్ 7న విడుదల కానుంది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com